తెలుగు దినపత్రిక
# సిరి
People's Voice
వార్త పత్రిక
RNI TG TEL/ 26/A0381
05-09-2026
శనివారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 208
PUBLISHED FROM HYDERABAD
పేజీలు-8 వెల:రూ.4 /–

తెలుగు దినపత్రిక
సిరి
People's Voice
RNI:TGTEL/26/A0381
siridailynews@gmail.com
/siridailynews
@siridailynews
విలేకరులు కావలెను
ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.
99897 78881, 7702344303, 9440451575

## డిగ్రీ, గురుకుల భవనాలు త్వరగా పూర్తిచేయాలి

- రెండు రోజుల పర్యటనకు కొడంగల్ విచ్చేసిన సీఎం
- నియోజకవర్గంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష
- మక్తల్- నారాయణపేట్- కొడంగల్ ఫేజ్-2కు త్వరగా టెండర్లు పిలవాలి
- మద్దూరు మున్సిపల్ కేంద్రంలో రేవంత్ పర్యటన

2



## భూముల చుట్టూ తిరుగుతున్న రేవంత్ రెడ్డి

- రైతుల భూములను 22ఏ లో పెట్టడం దారుణం
- కాంగ్రెస్ వెయ్యి రోజుల వైఫల్యాలపై కౌటాలలో భారీ నిరసన
- హరీష్ రావు తీవ్ర ఆగ్రహం



**సిర్పూర్ కాగజ్‌నగర్/ కౌటాల:** సూర్యుడి చుట్టూ భూమి తిరిగితే కాంగ్రెస్ పాలనలో భూముల చుట్టూ రేవంత్ రెడ్డి తిరుగుతున్నారని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీష్ రావు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల ఒక్క మంచిర్యాల జిల్లాలోనే 22ఏ నిషేధిత జాబితా ముసుగులో 5,525 ఎకరాల ఇండ్ల స్థలాలు, పట్టణ పరిధిలో

మిగతా 2వ పేజీలో..



# కొండా బర్తరఫ్.. భగ్గుమన్న బీసీలు!

తెలంగాణ మంత్రివర్గం నుంచి బీసీ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ మహిళా నేత కొండా సురేఖను బర్తరఫ్ చేయడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తోంది. కేవలం కుమార్తె మాట్లాడిన వ్యాఖ్యలను సాకుగా చూపి సురేఖపై వేటు వేయడం వెనుక బలహీన వర్గాలను అణగదొక్కే అగ్రవర్ణ ఆధిపత్య ధోరణి దాగి ఉందంటూ బీసీ సంఘాలు, ప్రతిపక్షాలు ముక్తకంఠంతో మండిపడుతున్నాయి. గతంలో పార్టీకి చెందిన పలువురు అగ్రవర్ణ సీనియర్ నేతలు, ఎమ్మెల్యేలుగా గెలవని వారు సైతం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంపై బహిరంగంగా అనుచిత వ్యాఖ్యలు చేసినప్పుడు కిమ్మనకుండా ఉన్న క్రమశిక్షణ కమిటీ.. ఓ బీసీ మహిళా మంత్రి విషయంలో మాత్రం అత్యంత వేగంగా బర్తరఫ్ నిర్ణయం తీసుకోవడం అధికార పార్టీ ద్వంద్వ ప్రమాణాలను బట్టబయలు చేసిందన్న విమర్శలువెల్లువెత్తుతున్నాయి.

**తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:**

### హస్తం పార్టీకి భారీ ఎదురుదెబ్బ తప్పదా?

- కాంగ్రెస్ పార్టీలో అగ్రవర్ణాల పెత్తనం బట్టబయలు
- గతంలో ఎంతో మంది నేతలు సీఎంపై విమర్శలు.. అయినా చర్యలు నిల్
- తనకు సంబంధం లేని వ్యాఖ్యలతో బీసీ మహిళపైనే కక్షసాధింపా?
- బిడ్డ మాట్లాడిన మాటలకు తల్లిని బాధ్యురాలిని చేసిన కాంగ్రెస్
- సురేఖ బర్తరఫ్‌ను రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకోవాలి..
- లేకుంటే రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేపడతామని బీసీ సంఘాల హెచ్చరిక

**బీసీ నేతల ఫైర్**

కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడాన్ని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ విధానాలను ఎండగట్టారు. గతంలో బీఆర్ఎస్ అదే తప్పు చేసిందని.. ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా సరిగ్గా అదే బాటలో నడుస్తోందని, బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే సురేఖ బర్తరఫ్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీలను ఏకం చేసి ప్రజాస్వామ్య పద్ధతిలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సమరశంఖం పూరిస్తామని స్పష్టం చేశారు. నారాయణపేట జిల్లా కోస్గిలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ రైతు గర్జన సభలో మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, సబితా ఇంద్రా రెడ్డి పాల్గొని సురేఖ ఉద్వాసనపై కాంగ్రెస్ వైఖరిని తీవ్రంగా దుయ్యబట్టారు. బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీలో భద్రత, న్యాయం

మిగతా 2వ పేజీలో..



## జీఎస్ఎల్వీ-ఎఫ్17 ప్రయోగం విజయవంతం

- కక్ష్యలోకి 2,367 కిలోల ఈఓఎస్-05 ఉపగ్రహం
- రక్షణ, సరిహద్దు పర్యవేక్షణలో కీలక సేవలు
- వాతావరణ అంచనా, విపత్తు నిర్వహణకు ఉపయోగం
- జీఎస్ఎల్వీ సిరీస్‌లో 19వ ప్రయోగం

2





3

## కేసీఆర్ చాలా మంచోడు

- హుందాగా రిసీవ్ చేసుకునేవారు
- కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు



## కాంగ్రెస్‌ను 'పచ్చ కాంగ్రెస్' అనడం హాస్యాస్పదం

3

నానాజాతి సమితిలాంటి బీఆర్ఎస్సా విమర్శించేది?
పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

## శ్రీశైలంలో విద్యుత్ ఉత్పత్తి నిలిపివేయాలి

- తెలంగాణకు కేఆర్ఎంబీ కీలక ఆదేశాలు
- తాగునీటికే తొలి ప్రాధాన్యత
- నీటి కొరతలో సాగు, విద్యుత్ కంటే తాగునీరు ముఖ్యం
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

3





## వారికి దేశ భక్తి సర్టిఫికెట్లు ఇవ్వడం తగదు

- అది దేశాన్ని అవమానించడమే
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు

2



## ఏపీ పునర్విభజన సరిగా జరగలేదు

3

## సమ్మక్క సాగర్‌కు త్వరగా ఎన్ఓసీ ఇవ్వాలి



3



## హద్దులు దాటితే ఎవరిపైనైనా చర్యలు

- సురేఖ తొలగింపుపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్

2

# హద్దులు దాటితే ఎవరిపైనైనా చర్యలు

- సురేఖ తొలగింపుపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్

**హైదరాబాద్, సెప్టెంబర్ 4 :**

మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగించడంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఈ నిర్ణయం బాధ కలిగించేదే అయినా పార్టీ క్రమశిక్షణే అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని, అధిష్ఠానం కఠిన చర్యలు తీసుకుంటుందని తేల్చి చెప్పారు. ఢిల్లీలో ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. తన కుమార్తె సుష్మిత పార్టీపై చేసిన తీవ్ర వ్యాఖ్యలను సురేఖ వెంటనే ఖండించకపోవడాన్ని ఏఐసీసీ చాలా తీవ్రంగా పరిగణించిందని మహేశ్ గౌడ్ తెలిపారు. ఆమె వైఖరి అభ్యంతరకరంగా ఉందని, అందుకే క్రమశిక్షణ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా అధిష్ఠానం ఈ చర్యలు తీసుకుందని వివరించారు. పార్టీలో ఏవైనా సమస్యలు ఉంటే చర్చించడానికి పీసీసీ అధ్యక్షుడు, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి, ప్రధాన కార్యదర్శి వంటి అనేక అంతర్గత వేదికలు ఉన్నాయని గుర్తు చేశారు. వాటిని కాదని బహిరంగంగా మీడియాతో మాట్లాడటాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్‌లో ఏ నాయకుడైనా మాట్లాడేటప్పుడు హద్దులు దాటితే చర్యలు తప్పవు అని ఆయన అన్నారు. అయితే సురేఖ కాంగ్రెస్‌లోనే కొనసాగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఆమె పార్టీలో ఉంటే భవిష్యత్తులో తప్పకుండా అవకాశాలు లభిస్తాయని సూచనప్రాయంగా చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎవరినీ రాజకీయంగా బ్లాక్‌మెయిల్ చేయాల్సిన అవసరం లేదని మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా పార్టీ బీసీలకు ప్రాధాన్యత ఇస్తుందని హామీ ఇచ్చారు.



# జీఎస్ఎల్వీ-ఎఫ్17 ప్రయోగం విజయవంతం

**శ్రీహరికోట, సెప్టెంబర్ 4:**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) మరో విజయాన్ని నమోదు చేసింది. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జీఎస్ఎల్వీఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. ఈ ప్రయోగం ద్వారా 2,367 కిలోల బరువున్న ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ (ఈఓఎస్05)ను శాస్త్రవేత్తలు విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. జీఎస్ఎల్వీ సిరీస్‌లో ఇది 19వ ప్రయోగం కావడం విశేషం.

**సరిహద్దులపై నిఘా**

కక్ష్యలోకి చేరిన ఈఓఎస్05 ఉపగ్రహం దేశ రక్షణ వ్యవస్థకు కీలకంగా మారనుంది. ముఖ్యంగా సరిహద్దుల పర్యవేక్షణలో అధునాతన నిఘా సామర్థ్యాలతో పనిచేయనుంది. సరిహద్దు ప్రాంతాల్లో చోటుచేసుకునే మార్పులను ఎప్పటికప్పుడు గుర్తించడంతో పాటు భద్రతా దళాలకు అవసరమైన సమాచారాన్ని అందించనుంది. దీంతో దేశ భద్రతా వ్యవస్థ మరింత పటిష్ఠం కానుంది.

**విపత్తులపై ముందస్తు సమాచారం**

రక్షణ రంగంతో పాటు వాతావరణ అంచనా, విపత్తు నిర్వహణలోనూ ఈఓఎస్ 05 కీలక సేవలు అందించనుంది. వాతావరణ మార్పులను కచ్చితంగా పరిశీలించే సామర్థ్యంతో పాటు ప్రకృతి విపత్తులకు సంబంధించిన సంకేతాలను ముందుగానే గుర్తించేందుకు ఉపగ్రహంలోని సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగపడనుంది. తుఫాన్లు, వరదలు, భూకంపాలు వంటి విపత్తుల సమయంలో ముందస్తు హెచ్చరికలు జారీ చేసేందుకు ఇది దోహదపడనుంది.

**ప్రాణ, ఆస్తి నష్టాల నివారణ**

విపత్తులపై ముందస్తు సమాచారం అందడం ద్వారా సహాయక చర్యలను వేగంగా చేపట్టే అవకాశం ఉంటుంది. ప్రభావిత ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయడం, సహాయక బృందాలను సిద్ధం చేయడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించేందుకు ఈఓఎస్05 సేవలు ఉపయోగపడనున్నాయి.

# వారికి దేశ భక్తి సర్టిఫికెట్లు ఇవ్వడం తగదు

- అది దేశాన్ని అవమానించడమే
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు

**హైదరాబాద్, సెప్టెంబర్ 4 :**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓటు బ్యాంకు, బుజ్జగింపు రాజకీయాల కోసం ఒవైసీ బ్రదర్స్ దేశభక్తులంటూ ప్రశంసలు కురిపించడం తీవ్ర ఆశ్చర్యం కలిగిస్తోందని, ఇది సిగ్గుచేటని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు ధ్వజమెత్తారు. దేశభక్తులు అంటే ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అని, అలాంటి మహోన్నత నాయకులతో ఒవైసీలను పోల్చడం ఒక విడ్డూరమని ఎద్దేవా చేశారు. అసలు ఏ అర్హతను చూసి ఒవైసీ సోదరులకు రేవంత్ రెడ్డి దేశభక్తి సర్టిఫికెట్లు ఇస్తున్నారో సమాధానం చెప్పాలని నిలదీశారు. గతంలో 15 నిమిషాలు పోలీసులను పక్కకు జరిపితే ఈ దేశంలో ఎవరి పరిస్థితి ఎలా ఉంటుందో చూపిస్తామంటూ బెదిరింపులకు దిగినందుకా.. లేక బహిరంగంగా మేము ఆవు మాంసం తింటాం అంటూ మాట్లాడినందుకు మెచ్చుకుని దేశ భక్తి సర్టిఫికెట్లు ఇస్తున్నారా.. అసలు దేని కోసం వీళ్లను దేశ భక్తులు అంటున్నారో రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ సమాధానం చెప్పాలని నిలదీశారు. దేశభక్తి అంటే దేశాన్ని ఒకటిగా కలిపే జాతీయ జెండాకు, జాతీయ గీతానికి, జాతీయ గేయానికి మర్యాద ఇవ్వడమని గుర్తు చేశారు. అసెంబ్లీలో వందేమాతరం పాడుతుంటే ఒక్క మజ్లిస్ ఎమ్మెల్యే గానీ, ఓవైసీ సహా ఎవరూ నిలబడలేదని, మరి అలాంటి వాళ్లను చూసి దేశ భక్తులు, పేట్రియాటిజం అనడం హాస్యాస్పదమని అన్నారు. రాహుల్ గాంధీకి పాకిస్తాన్, చైనాలపై ఎలాంటి దేశ భక్తి ఉందో అదే దేశ భక్తి ఈ ఒవైసీలకు కూడా ఉందని రేవంత్ రెడ్డి భావిస్తున్నారేమోనని విమర్శించారు. మోదీకి, అమిత్ షాకు దేశ భక్తి ఉందని రేవంత్ రెడ్డి ఒప్పుకున్నందుకు సంతోషమని, కానీ ఒవైసీలకు దేశభక్తి సర్టిఫికెట్లు ఇవ్వడం మాత్రం ఈ దేశంలో ప్రతి ఒక్కరినీ ఘోరంగా అవమానించడమేనని అన్నారు. కాంగ్రెస్‌కు నిజంగా దేశ భక్తి ఉంటే ముందుగా సభల్లో పూర్తిగా వందేమాతరం పాడి నిరూపించుకోవాలని, ఆ రోజే వాళ్లు కూడా దేశ భక్తులు అవుతారని స్పష్టం చేశారు. ఈ బుజ్జగింపు వ్యాఖ్యలను ప్రజలు తీవ్రంగా నిరసిస్తున్నారని రామచందర్‌రావు అన్నారు.

# కొండా బర్తరఫ్.. భగ్గుమన్న బీసీలు!

- ఉమ్మడి వరంగల్ జిల్లాలో పట్టు కోల్పోనున్న కాంగ్రెస్
- సురేఖ తొలగింపుతో ప్రతిపక్షాలకు దక్కిన రాజకీయ అస్త్రం
- రాబోయే గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీసీల ఓటు బ్యాంకు దూరం కానుందా?
- రాజకీయ వర్గాల్లో మొదలైన తీవ్ర ఉత్కంఠ

**మొదటిపేజీ తరువాయి.**

లేవనడానికి ఈ బర్తరఫ్ ఎపిసోడే ప్రత్యక్ష నిదర్శనమని ధ్వజమెత్తారుఉమ్మడి వరంగల్ కాంగ్రెస్‌కు కోలుకోలేని దెబ్బ కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించిన పరిణామం ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీని తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది.

దశాబ్దాలుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొండా దంపతులకు బలమైన కేడర్, వ్యక్తిగత ఓటు బ్యాంకు ఉన్నాయి. సురేఖను తప్పించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ జిల్లాలో తన పట్టును కోల్పోయిందని, ఇప్పటికే ఉమ్మడి వరంగల్‌పై కన్నేసిన బీఆర్ఎస్, బీజేపీలకు కాంగ్రెస్ పార్టీయే స్వయంగా అస్త్రాన్ని అందించినట్లయిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. సురేఖపై తీసుకున్న చర్య జిల్లాలోని బలహీన వర్గాల్లో తీవ్ర అసంతృప్తికి కారణమైందని, ఇది కాంగ్రెస్ అంతర్గత సమతుల్యతను శాశ్వతంగా దెబ్బతీసే అవకాశం ఉందని పార్టీ వర్గాలే ఆందోళన చెందుతున్నాయి.

**గ్రేటర్ వరంగల్ ఎన్నికలపై తీవ్ర ప్రభావం**

ఈ నిర్ణయం భవిష్యత్తులో జరగబోయే ప్రతిష్ఠాత్మక గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలపై పెను ప్రభావం చూపనుందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. వరంగల్ నగర పరిధిలోని తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో పాటు శివారు ప్రాంతాల్లో కొండా వర్గానికి తిరుగులేని ప్రాబల్యం ఉంది. బీసీ మహిళా మంత్రిని అవమానకర రీతిలో తొలగించారన్న భావన స్థానిక బీసీ వర్గాల్లో బలంగా నాటుకుంటే, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోర పరాభవాన్ని మూటగట్టుకోవాల్సి వస్తుందన్న భయం స్థానిక కాంగ్రెస్ శ్రేణులను వెంటాడుతోంది. ఓటు బ్యాంకుగా ఉన్న బీసీలంతా పార్టీకి దూరమైతే అధికార పార్టీ గ్రేటర్ పీఠాన్ని నిలుపుకోవడం కష్టతరంగా మారనుంది.

**కొండా భవిష్యత్ అడుగులేంటి?**

కొండా దంపతులు కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి బీజేపీ తీర్థం పుచ్చుకుంటారా, లేక ఉమ్మడి వరంగల్ కేంద్రంగా బీసీ ఆత్మగౌరవ నినాదంతో సొంత ప్రాంతీయ పార్టీని స్థాపిస్తారా అన్న ఊహాగానాలు జోరందుకున్నాయి. పార్టీ అధిష్టానం కక్షసాధింపు చర్యలకు ప్రతిగా కొండా ఫ్యామిలీ ఎలాంటి సంచలన రాజకీయ నిర్ణయం ప్రకటిస్తుందనేది స్వయంగా వారే స్పష్టం చేసే వరకు యావత్ తెలంగాణ రాజకీయ వర్గాలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి.

# డిగ్రీ, గురుకుల భవనాలు త్వరగా పూర్తిచేయాలి

- రెండు రోజుల పర్యటనకు కొడంగల్ విచ్చేసిన సీఎం
- నియోజకవర్గంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష
- మక్తల్- నారాయణపేట్- కొడంగల్ ఫేజ్-2కు త్వరగా టెండర్లు పిలవాలి
- మద్దూరు మున్సిపల్ కేంద్రంలో రేవంత్ పర్యటన



**హైదరాబాద్, సెప్టెంబర్ 3 :**

తన సొంత నియోజకవర్గమైన కొడంగల్ పరిధిలోని మద్దూరు మున్సిపల్ కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం పర్యటించారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో వచ్చిన ఆయన మద్దూరులో రూపుదిద్దుకుంటున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గురుకుల భవన నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. నిర్మాణంలో ఉన్న డిగ్రీ కళాశాల భవనాన్ని మార్చిలోగా వేగవంతంగా పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం నుంచే విద్యార్థులకు తరగతులు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణాల పురోగతిని పరిశీలించిన రేవంత్ రెడ్డి కళాశాల ప్రాంగణాన్ని మరింత విశాలంగా తీర్చిదిద్దేందుకు పక్కనే ఉన్న స్థలాన్ని వెంటనే సర్వే చేసి భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ ప్రియాంకను ఆదేశించారు. ఇదే సమయంలో గురుకుల భవన నిర్మాణానికి తమ అమూల్యమైన సొంత భూములను ఉచితంగా అందించిన దాతల ఉదారతను అభినందిస్తూ వారికి వెంటనే 'ఇందిరమ్మ ఇళ్లు' మంజూరు చేయాలని స్పష్టమైన సూచనలు చేశారు. నిర్మాణ పను□ నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ పడొద్దని స్పష్టం చేశారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణాలు ఉండాలని, కళాశాల చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు. నిర్ణీత గడువులోగా భవన నిర్మాణం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. మద్దూరులో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించారు. పదేళ్ల క్రితం ప్రజల అవసరాల కోసం సొంత డబ్బులతో భూమిని కొనుగోలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి

అదే స్థలంలో ఇప్పుడు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపట్టారు. ఆనాడు ముందుకు వచ్చి భూములు ఇచ్చిన రైతులను గుర్తించి ప్రతీ కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. మద్దూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మాణ పనులనూ పరిశీలించారు.

**క్యాలెండర్‌లుఎంచుకోండి**

**గోకఫసల్వాడ్ చేరుకున్న ముఖ్యమంత్రి**

దౌల్తాబాద్ మండలం గోకఫసల్వాడ్‌లో బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను సీఎం పరిశీలించారు. అనంతరం దౌల్తాబాద్ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణ పనులను కూడా పరిశీలించారు.

హకీంపేట ఎడ్యుకేషన్ హబ్ పనులను పరిశీలించారు. ఎడ్యుకేషన్ హబ్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ప్రభుత్వ మెడికల్ నర్సింగ్, ఫిజియో థెరపీ, పారామెడికల్ కాలేజీలు, 430 బెడెడ్ హాస్పిటల్, ఇతర నిర్మాణాలు పరిశీలించారు. ఎడ్యుకేషన్ హబ్‌లో జరిగే అన్ని నిర్మాణాల విషయంలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిర్మాణాల్లో నాణ్యత, ఇతర సాంకేతిక అంశాల విషయాల్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. వర్షాల సమయంలో నీరు నిలవకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్‌ను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి ల్యాండ్ స్కేపింగ్ పనులకు వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు.

**ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతిపై సమీక్ష**

గత సమీక్ష సమావేశంలో సీఎం సూచనలను పనుల్లో మక్తల్ నారాయణపేట్ కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి పంప్ హౌస్ పనులు ముందుకు తీసుకెళుతున్నామని ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షలో అధికారులు సీఎంకు తెలిపారు. ఫేజ్ 2 పనులకు వీలైనంత త్వరగా టెండర్లు పిలవాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచేందుకు ప్రతీ సంవత్సరానికి అవసరమైన బడ్జెట్‌కు సంబంధించి పూర్తి వివరాలను అందించాలని ఆదేశించారు. ప్రాజెక్టుకు సంబంధించి పెండింగ్ భూసేకరణ పనులను పూర్తి చేయాలన్నారు. ఫేజ్ 1 పనులను డిసెంబర్ 2027 నాటికి, ఫేజ్ 2 పనులను అక్టోబర్ 2028 నాటికి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వివరించారు.

# 10 వేల ఇళ్లు 22-ఏలో పెట్టడం దారుణం

- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు విమర్శలు

**మంచిర్యాల, సెప్టెంబర్ 4:**

10 వేల ఇండ్లను ప్రభుత్వం బ్లాక్ లిస్టులో పెట్టి ప్రజల ఆస్తులను సున్నా చేసిందని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంచిర్యాలలో నిర్వహించిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాలు, అధికారుల తీరుపై ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దశాబ్దాలుగా నివాసముంటున్న ప్రజల ఆస్తులను కాపాడాల్సిన ప్రభుత్వమే కబ్జాదారుడిగా మారి ప్రజల గొంతు కోస్తోందని విమర్శించారు. పట్టణంలోని రెడ్డి కాలనీ, రాజీవ్ నగర్, ఎన్టీఆర్ నగర్, తిలక్ నగర్, గౌతమ్ నగర్, ఇస్లాంపూర్, ఏసీసీ, శ్రీరామ్ నగర్ ప్రాంతాలతోపాటు 1982 గోదావరి వరదల సమయంలో నస్పూర్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫ్లడ్ కాలనీలోని ఇండ్లను కూడా 22ఏ లో పెట్టారని తెలిపారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం జీవో 76 ద్వారా సింగరేణి కార్మికులకు ఉచితంగా ఇచ్చిన 6,222 రిజిస్టర్డ్ ఇండ్ల పట్టాలను, పేదలకు ఇచ్చిన జీవో 58, 59 పట్టాలను రేవంత్ ప్రభుత్వం రద్దు చేసి ప్రజలను రోడ్డున పడేసిందని ఆరోపించారు. ఇళ్లు, ప్లాట్లు నిషేధిత జాబితాలోకి వెళ్లడంతో నిర్మాణ అనుమతులు (బిల్డింగ్ పర్మిషన్లు) రావడం లేదని, బ్యాంకులు రుణాలు నిలిపివేశాయని, ఆడపిల్లల పెళ్లిళ్లు కాక ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

**ముఖ్యమంత్రికి ఒక న్యాయం..**

**పేదలకు ఒక న్యాయమా?**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు 22ఏ లో పడితే ఎటువంటి దరఖాస్తు లేకుండా రాత్రికి రాత్రే ఆ జాబితా నుండి తొలగించుకున్నారని, మరి సాధారణ ప్రజలు దరఖాస్తులు పట్టుకుని మీసేవలు, ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ ఎందుకు తిరగాలని ప్రశ్నించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కేవలం 'సారీ' చెప్తే సరిపోదని, 22ఏ భూములపై తక్షణమే ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**పోరాట కార్యాచరణ**

ప్రభుత్వం ఎటువంటి దరఖాస్తులతో సంబంధం లేకుండా రాత్రికి రాత్రే 22ఏ లో పెట్టిన ఆస్తులన్నింటినీ బేషరతుగా తొలగించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో 10 వేల బాధిత కుటుంబాలతో మంచిర్యాల కలెక్టరేట్‌ను ముట్టడించి 'వంటా వార్పు' చేపడతామని హెచ్చరించారు. ఈ నెల 7 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ పక్షాన ఈ అంశంపై ప్రభుత్వాన్ని నిలదీసి మెడలు వంచుతామని తేల్చి చెప్పారు



# భూముల చుట్టూ తిరుగుతున్న రేవంత్ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి**

వైఫల్యాలపై సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజకవర్గం కౌటాలలో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన భారీ నిరసన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అకారణంగా తమ భూములను 22ఏ నిషేధిత జాబితాలో పెట్టడంతో పడుతున్న ఇబ్బందులను స్థానిక రైతులు హరీష్‌రావుకు తెలిపి కన్నీటిపర్యంతమయ్యారు. రాత్రికి రాత్రే సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజకవర్గంలో 42,867 ఎకరాలను నిషేధిత జాబితాలో పడేశారని తెలిపారు. ఇందులో చింతల మానేపల్లిలో 8,878 ఎకరాలు, బెజ్జూర్లో 8,325 ఎకరాలు, కాగజ్‌నగర్లో 6,690 ఎకరాలు, కౌటాలలో 6,350 ఎకరాలు, దహేగాంలో 5,268 ఎకరాలు, సిర్పూర్ (టి)లో 4,406 ఎకరాలు, పెంచికల్ పేట్ లో 2,950 ఎకరాలు ఉన్నాయన్నారు. భూములు 22ఏ లో పడటంతో బ్యాంకులు అప్పులు ఇవ్వడం లేదని, రిజిస్ట్రేషన్లు కాక ఆడబిడ్డల పెళ్లిళ్లు ఆగిపోతున్నాయని హరీష్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. రేపు రైతుబంధు, బీమా, ఎరువులు కూడా దక్కకుండా పోయే ప్రమాదం ఉందన్నారు.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి**

రాష్ట్రవ్యాప్తంగా 14.50 లక్షల ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టి 40 వేల మంది రైతులను కబ్జాదారులుగా చిత్రీకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి ఇల్లు 22ఏ లో పడితే రాత్రికి రాత్రే తొలగించుకున్నారని, మరి పేద రైతులకు ఒక న్యాయం, ముఖ్యమంత్రికి ఇంకో న్యాయమా అని హరీష్ రావు ప్రశ్నించారు.

**పొంగులేటిని అసెంబ్లీ నుంచి నిషేధించాలి**

ఒక్క ఎకరా కూడా నిషేధిత జాబితాలో పెట్టలేదని అబద్ధాలు ఆడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని అసెంబ్లీ సమావేశాలకు రాకుండా నిషేధించాలని డిమాండ్ చేశారు.

**కాంగ్రెస్ పాలనలో పథకాలన్నీ బంద్**

వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో పెన్షన్లు, కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్, దళితబంధు అన్నీ బంద్ అయ్యాయని ఆరోపించారు. నెలకు రూ.4,000 పెన్షన్ ఇస్తామని చెప్పి ప్రతి అవ్వకు, తాతకు ఈ ప్రభుత్వం రూ.66,000 బాకీ పడిందని, ఆ పాత బాకీలన్నీ వడ్డీతో వసూలు చేస్తామని హరీష్ రావు స్పష్టం చేశారు.

**పోరాటానికి పిలుపు**

ఈ నెల 7 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశంపై ప్రభుత్వాన్ని నిలదీస్తామని హరీష్ రావు హెచ్చరించారు. అప్పటికీ భూములను 22ఏ నుంచి తొలగించకపోతే ఆసిఫాబాద్ కలెక్టరేట్ ముందు 'వంటా వార్పు' చేపడతామని, అవసరమైతే లక్షలాదిమంది రైతులతో సెక్రటేరియట్, సీఎం నివాసాన్ని ముట్టడిస్తామని స్పష్టం చేశారు. కోనేరు కోనప్ప, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇద్దరూ ఒక్కటయ్యారని, రైతుల భూములకు విముక్తి లభించే వరకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# ఏపీ పునర్విభజన సరిగా జరగలేదు

- పూర్తిగా నష్టపోయిన భద్రాచలం పరిసర ప్రాంతాలు
- విభజన తర్వాత సీఎంగా కేసీఆర్ దృష్టి పెట్టకపోవడంతోనే నష్టం
- కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే భద్రాచలం వెనుకబాటు
- పోలవరం ప్రాజెక్టుతో భద్రాచలానికి ప్రమాదం
- రెవెన్యూ మంత్రి పొంగులేటి

**భద్రాచలం, సెప్టెంబర్ 4 :**

ఆంధ్రప్రదేశ్ పునర్విభ□జన సరిగా జరగలేదని, కావాలని భద్రాచల పరిసర ప్రాంతాలను ఆంధ్రాలో కలుపుకోవడం వల్ల భద్రాచలం ప్రాంతానికి తీవ్ర నష్టం వాటిల్లిందని రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సీతారామ చంద్రస్వామి దేవాలయంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత భద్రాచల ప్రాంతం తీవ్రంగా నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు (కేసీఆర్) ఈ ప్రాంతంపై దృష్టి పెట్టకపోవడం వల్ల, కేంద్ర ప్రభుత్వంతో కుమ్మక్కవ్వడం వల్ల ఈ ప్రాంతంలోని మండలాలు, గ్రామాలు ఆంధ్ర ప్రాంతంలో కలిసిపోయాయన్నారు. తెలంగాణకు మొదటి ముఖ్యమంత్రి అయిన దొరవారు చేసిన తప్పులు చాలా ఉన్నాయన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలాన్ని నిర్లక్ష్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వంతో చేతులు కలిపి భద్రాచలం మండలాలు, పంచాయతీలను ఆంధ్ర ప్రాంతానికి కట్టబెట్టారని విమర్శించారు. ఆంధ్ర ప్రాంతానికి వెళ్లిన పంచాయతీలను తెలంగాణలోకి తెచ్చుకునేందుకు శాయశక్తులా కృషి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు వల్ల భద్రాచలం ప్రాంతానికి తీవ్ర నష్టం వాటిలే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సెంట్రల్ వాటర్ కమిషన్ నివేదికలు కూడా గట్టిగా చెబుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా పోలవరం ప్రాజెక్టును ఎత్తు తగ్గించకుండా నిర్మించడం ఈ ప్రాంత ప్రజలను ఇబ్బందులపాలు చేయడమేనని అన్నారు. ఇప్పటికే గోదావరి 55 అడుగులు వస్తే భద్రాచలం ప్రాంతాలు పూర్తిగా నీట మునుగుతున్నాయని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే భద్రాచలం వద్ద పూర్తిస్థాయిలో బ్యాక్ వాటర్ చేరుకుంటుందని, ఈ కారణంగా భద్రాచలం ముంపునకు గురవుతుందని చెప్పారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఏపీతో మాట్లాడి ముంపు ప్రాంతాలు తగ్గించే ప్రయత్నం చేయలేదని విమర్శించారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాల్సి ఉండగా ఆ దిశగా పనిచేయడం లేదన్నారు. కేవలం పక్క రాష్ట్రానికి మాత్రమే నిధులు కేటాయిస్తూ పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని ముందుకు సాగుతున్నారని అన్నారు. ఆర్డినెన్స్ తీసుకువచ్చి ఐదు పంచాయతీలను ఆంధ్రలో కలుపుకున్నారని అన్నారు. భద్రాద్రికి ఏపీ రెండు కిలోమీటర్ల దూరంలోనే ఉంటుందని, అయినప్పటికీ భద్రాచల ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ భద్రాచలం అభివృద్ధికి రూ.1000 కోట్లు కేటాయించామని చెబుతూ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. రామాలయం అభివృద్ధి పూర్తిస్థాయిలో చేసి భక్తులకు అందుబాటులో తీసుకొస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు.

# కాంగ్రెస్‌ను 'పచ్చ కాంగ్రెస్' అనడం హాస్యాస్పదం

**ములుగు, సెప్టెంబర్ 4 :**

అన్ని రాజకీయ పార్టీల నుంచి వచ్చిన నాయకులను చేర్చుకుని బీఆర్ఎస్ ఒక 'నానాజాతి సమితి'లా మారిందని, అలాంటి పార్టీ కాంగ్రెస్‌ను విమర్శించడం హాస్యాస్పదమని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) మండిపడ్డారు. ములుగు క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశంలో కేటీఆర్, బీఆర్ఎస్ బీజేపీ నాయకుల వైఖరిపై ఆమె తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.కేసీఆర్ రాజకీయ ప్రస్థానం టీడీపీతోనే ప్రారంభమైందని, కేటీఆర్‌కు తారకరామారావు అనే పేరు కూడా ఎన్టీఆర్ జ్ఞాపకార్థమే వచ్చిందని గుర్తుచేశారు. బీఆర్ఎస్‌లో టీడీపీ నాయకులు చేరలేదా? మరి బీఆర్ఎస్‌ను కూడా 'పచ్చ పార్టీ' అనాలా అని ప్రశ్నించారు.

**ప్రజా ప్రభుత్వ పాలన – అభివృద్ధి సంక్షేమ పథకాలు**

గత ప్రభుత్వం పదేళ్లలో ఇళ్లు ఇవ్వలేకపోయినా రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం తొలి దశలోనే 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టిందని రైతులకు సన్నవడ్లకు బోనస్ చెల్లించి ధాన్యం కొనుగోలు చేయడమే కాక అదే సన్నబియ్యాన్ని పేదల కడుపు నింపేందుకు పంపిణీ చేస్తున్నాం.. సామాన్య కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నాం.. రైతు రుణమాఫీ, ఉద్యోగాల భర్తీ ప్రక్రియను సమర్థవంతంగా చేపడుతున్నామని చెప్పారు.

**బీఆర్ఎస్ హామీల అమలుపై విమర్శ**

పదేళ్ల పాలనలో దళితుడిని సీఎం చేస్తామని, ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు, మూడెకరాల భూమి, కేజీ టు పీజీ ఉచిత విద్య ఇస్తామని చెప్పి ఏ ఒక్క హామీని నెరవేర్చలేకపోయారని విమర్శించారు.కాంగ్రెస్ నాయకులను, ప్రజాప్రతినిధులను కించపరిచేలా పోస్టర్లు వేస్తూ వ్యక్తిగతంగా అవమానిస్తే సహించేది లేదని, కార్యకర్తల సహనాన్ని పరీక్షించవద్దని హెచ్చరించారు.

**బహిరంగ చర్చకు సిద్ధం**

నియోజకవర్గం, మండలాల వారీగా లబ్ధిదారుల జాబితాల లెక్కలతో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని మంత్రి సవాల్ విసిరారు. ప్రతిపక్షంగా నిర్మాణాత్మక సూచనలు ఇవ్వాలే తప్ప ప్రతీ పనిని రాజకీయ కోణంలో అడ్డుకోవడం సరికాదన్నారు. అలాగే తెలంగాణకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏం చేసిందో, ఇందిరమ్మ ఇళ్లకు రావాల్సిన నిధులపై ఎందుకు సహకరించడం లేదో ఆ పార్టీ నాయకులు జవాబు చెప్పాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు.

# కేసీఆర్ చాలా మంచోడు

**హైదరాబాద్, సెప్టెంబర్ 4 :**

మంత్రివర్గం నుంచి బర్తరఫ్‌కు గురైన కొండా సురేఖ వరుస ఇంటర్వ్యూలతో కాంగ్రెస్ సర్కార్‌పై, పార్టీ అంతర్గత పరిణామాలపై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఓ ప్రముఖ మీడియా ఛానల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో బీఆరఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఆమె ప్రశంసల వర్షం కురిపించడం ఇప్పుడు రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. గతంలో బీఆరఎస్‌లో ఉన్న సమయంలో కేసీఆర్ వ్యవహారశైలి ఎలా ఉండేదన్న ప్రశ్నకు సురేఖ స్పందిస్తూ 'కేసీఆర్ చాలా మంచి వ్యక్తి.. ఎప్పుడు కలిసినా తమను ఎంతో గౌరవంగా, హుందాగా రిసీవ్ చేసుకునేవారు' అని కొనియాడారు. బీఆరఎస్‌లో పనిచేసినన్ని రోజులు కేసీఆర్‌తో తమకు ఎలాంటి విభేదాలు రాలేదని స్పష్టం చేశారు. తమ కుటుంబం అడిగిన వెంటనే కేసీఆర్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. నాడు కొండా మురళికి ఎమ్మెల్సీ పీఠం దక్కకుండా పార్టీలోని కడియం శ్రీహరి వంటి కొందరు సీనియర్ నేతలు అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించారని, కానీ కేసీఆర్ స్వయంగా జోక్యం చేసుకుని మిగిలిన వారి నామినేషన్లను ఉపసంహరింపజేసి మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యేలా చూశారని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి తీవ్ర అసంతృప్తితో, బర్తరఫ్ వేటుతో బయటకు వచ్చిన సురేఖ కేసీఆర్ పాలనను, ఆయన వ్యక్తిత్వాన్ని పొగడ్తలతో ముంచెత్తడం వెనుక రాజకీయ ప్రాధాన్యత ఉందనే విశ్లేషణలు మొదలయ్యాయి. కేసీఆర్‌పై సురేఖ సానుకూల వ్యాఖ్యల నేపథ్యంలో కొండా దంపతులు బీఆరఎస్‌లో చేరే అవకాశం ఉందా అనే ప్రచారం జోరందుకుంది.

# పోడు భూముల సమస్యలు పరిష్కరిస్తాం

- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల

**రఘునాథపాలెం/ఖమ్మం, సెప్టెంబర్ 4:**



రఘునాథపాలెం మండల ప్రజల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వ్యవసాయ, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. రఘునాథ పాలెం మండలం పుతానితాండ గ్రామం లో పుతాని తాండ జెడ్ పీ రోడ్డు నుండి రేపల్లెవాడ తండా వరకు రూ.330.92 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఎల్నినో దృష్ట్యా తీవ్ర వాతావరణ పరిస్థితులు, వర్షాభావం, అల్ప వర్షపాతం వుందని, రైతులు సాంప్రదాయ పంటల కంటే తక్కు వ కాలపరిమితి కలిగిన పంటలు సాగుచే యాలన్నారు. ఆయిల్ పామ్, మిర్చి, కూర గాయల సాగు తో లాభాలొస్తాయన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ఎక రాకు రూ. 50,000 వరకు ప్రోత్సాహకం, అంతర పంటగా కూరగాయలు వేస్తే అద నంగా రూ. 2,000తో పాటు ఉచితంగా డ్రిప్ పరికరాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా 40 ఏళ్ల వరకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని మం త్రి వివరించారు. మంచుకొండ ద్వారా నీటి విడుదల కు చర్యలు చేపట్టినట్లు మం త్రి తెలిపారు. బొగ్గువాగు ప్రాజెక్టు ద్వారా దాదాపు రూ.100కోట్లతో పైప్లైన్ల ద్వారా చెరువులను నింపే కార్యక్రమాన్ని త్వరలో నే ప్రారంభించనున్నట్లు అన్నారు. చెరువు లు నిండటం వల్ల భూగర్భ జలాలు పెరిగి, రైతుల బోర్లకు నిరంతర నీటి సరఫరా అందుతుందని మంత్రి తెలిపారు. పోడు భూములకు పట్టాలు పొందిన రైతులకు బోర్లు, విద్యుత్ కనెక్షన్లు, సోలార్ సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈనెల 10న సమస్య ఉన్నవారు దరఖాస్తు చేయాలన్నారు. ఆర్వోఎస్ఆర్ పట్టా కలిగిన భూమి యజమానులకు బోర్ వెల్ తవ్వకోవడానికి అనుమతులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. కార్యాల యాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా బోర్ వెల్ పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకున్న రోజే పరిశీలించి అనుమతులు ఇచ్చేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పా టు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 10 న మండల కార్యాలయంలో ప్రత్యేకంగా దరఖాస్తుల స్వీకరణకు ఏర్పాట్లు చేసినట్లు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలె క్టర్ కోరారు. ఐటీడీఏ పీవో బి. రాహుల్, జిల్లా అట వీ అధికారి అనూప్ అగర్వాల్, సుడా చైర్మ న్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాల య సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డీసీవో గంగాధర్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్ రావు, ఇరిగే షన్ ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, పిఆర్ ఈఈ మహేష్ బాబు, రఘునాథపాలెం మండల ఎంపీడీవో అశోక్ కుమార్, తహసీల్దార్ శ్వేత, గ్రామ సర్పంచ్ మూడ్ చిన్న పాల్గొన్నారు.

# శ్రీశైలంలో విద్యుత్ ఉత్పత్తి నిలిపివేయాలి

**హైదరాబాద్, సెప్టెంబర్ 4:**

శ్రీశైలం ప్రాజెక్టులో జలవిద్యుత్ ఉత్పత్తిపై కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) తెలంగాణ ప్రభుత్వానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. శ్రీశైలం ఎడమగట్టు జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తిని తక్షణమే నిలిపివేయాలని స్పష్టం చేసింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం2014లోని 11వ షెడ్యూల్‌లోని నిబంధనల ప్రకారం కృష్ణా జలాల లభ్యత, వినియోగాన్ని ఇరు రాష్ట్రాలు క్రమబద్ధీకరించుకోవాలని సూచించింది.

**ఏపీ ఫిర్యాదుతో సమీక్ష**

శ్రీశైలం ఎడమగట్టు కేంద్రంలో తెలంగాణ నిరంతరంగా విద్యుత్ ఉత్పత్తి చేయడంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేసింది. విద్యుత్ ఉత్పత్తి కోసం నీటిని దిగువకు విడుదల చేయడంతో శ్రీశైలం జలాశయంలో నీటిమట్టం వేగంగా తగ్గుతోందని ఏపీ ప్రభుత్వం పేర్కొంది. దీంతో రాయలసీమతో పాటు ఇతర ప్రాంతాల తాగునీటి అవసరాలకు ముప్పు ఏర్పడుతోందని తెలిపింది.

**తాగునీటికే ప్రథమ ప్రాధాన్యత**

ఫిర్యాదును సమీక్షించిన కేఆర్ఎంబీ.. శ్రీశైలం జలాశయంలో నీటి నిల్వలు కొనసాగడం రెండు రాష్ట్రాల తాగునీటి భద్రతకు కీలకమని పేర్కొంది. వర్షాభావ పరిస్థితులు, నీటి కొరత వంటి ప్రతికూల పరిస్థితులు ఏర్పడినప్పుడు సాగునీరు, విద్యుత్ ఉత్పత్తి కంటే ప్రజల తాగునీటి అవసరాలకే తొలి ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేసింది.

**నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు**

వేసవి సమీపిస్తున్న సమయంలో లేదా నీటి నిల్వలు తగ్గుతున్నప్పుడు కృష్ణా జలాల వినియోగంలో ఇరు రాష్ట్రాలు సంయమనం పాటించాలని బోర్డు సూచించింది. తాగునీటి అవసరాలను పక్కనపెట్టి సాగు, విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యత ఇవ్వకూడదని తేల్చిచెప్పింది. కేఆర్ఎంబీ నియంత్రణ ఆదేశాలను ఉల్లంఘిస్తే ప్రాజెక్టుల వద్ద నీటి నిర్వహణపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

# భద్రాద్రి ఆలయ పనులు త్వరగా పూర్తి చేయాలి

- మంత్రి పొంగులేటి

**భద్రాచలం, సెప్టెంబర్ 4 :**

వొచ్చే డిసెంబర్ లో జరగనున్న ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లోపు ఆలయంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, వొచ్చే ఏడాది శ్రీరామనవమి ఉత్సవాల్లోపు అన్ని పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని మంత్రి పొం గులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. భద్రాద్రి జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా ఆయన భద్రాచలం సీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని శుక్రవారం దర్శించు కున్నారు. కలెక్టర్ అంకిత్, భద్రాచలం, ఎ మ్మెల్యేలు తెల్లం వెంకట్రావ్, పాయం వెంక టేశ్వర్లు, జారే ఆదినారాయణతో కలసి పూజలు చేశారు.అనంతరం దేవాలయం లో చిత్రకూట మండపం పరిసరాలు, గోశాల ప్రాంతాలు,అన్నదాన సత్రం, విస్తా కాంప్లెక్స్, శివాల యానికి వెళ్లే మార్గం, ఉత్తర ద్వార దర్శనం, రామాలయంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. వచ్చే ఏడాది 2027 జూన్ జులై నెలలో జరిగే గోదావరి పుష్కరాల ప్రారం భంలోపు గోదావరి పరివాహక ప్రాంతంలో గల గోదావరి ఘాట్లు నిర్మాణాలు అభివృద్ధి పనులు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రు. 276 కోట్ల నిధులు ఆలయ పరిసరాల అభివృద్ధికి ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. భద్రాచలం ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని మంత్రి పొంగులేటి తెలిపారు.



# సీఎం భద్రతా వివరాల లీక్‌పై కేసు

- తెలుగు స్క్రైబ్ ఎక్స్ ఖాతా నిర్వాహకులపై సైబర్ క్రైమ్ దర్యాప్తు
- జెడ్ ప్లస్ భద్రతకు సంబంధించిన సున్నిత సమాచారం బహిర్గతం
- ఖైరతాబాద్ నుంచి సైబర్ క్రైమ్‌కు బదిలీ
- అధికారిక వైర్‌లెస్ సందేశం లీక్‌పై విచారణ



**హైదరాబాద్, సెప్టెంబర్ 4:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు సంబంధించిన అత్యంత సున్నితమైన భద్రతా వివరాలు సోషల్ మీడియాలో బహిర్గతం కావడంపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. 'తెలుగు స్క్రైబ్' ఎక్స్ ఖాతా నిర్వాహకులపై ఈ కేసు నమోదైనట్లు సమాచారం. సీఎం ప్రధాన భద్రతాధికారి కేబీ ఫ్రాంక్లిన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

**వైర్‌లెస్ సందేశం లీక్**

జూన్ 13న సీఎం ఢిల్లీ పర్యటనకు సంబంధించిన నిమిషాల వారీ షెడ్యూల్, భద్రతా ఏర్పాట్ల వివరాలను ఢిల్లీ పోలీసు జాయింట్ కమిషనర్, తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్, ఆర్‌జీఐఏ, డీజీపీ సహా పలువురు ఉన్నతాధికారులకు వైర్‌లెస్ సందేశం ద్వారా పంపినట్లు సీఎస్‌వో ఫిర్యాదులో పేర్కొన్నారు. జెడ్ ప్లస్ భద్రతకు అనుగుణంగా రూపొందించిన ఈ సమాచారంలో సీఎం రక్తవర్గం, సీఎస్‌వో ఫోన్ నంబర్ వంటి సున్నితమైన వివరాలు కూడా ఉన్నట్లు తెలిపారు.

**ఎక్స్ ఖాతాలో ప్రత్యక్షం**

సీఎం ఢిల్లీ పర్యటన కొనసాగుతుండగానే ఈ రహస్య సమాచారాన్ని 'తెలుగు స్క్రైబ్' ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. వైర్‌లెస్ సందేశాలను బహిర్గతం చేయడం నిబంధనలకు విరుద్ధమని, అధికారుల్లో ఎవరో ఈ సమాచారాన్ని అక్రమంగా సోషల్ మీడియా ఖాతాకు చేరవేసి ఉండవచ్చని సీఎస్‌వో అనుమానం వ్యక్తం చేశారు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

**సైబర్ క్రైమ్‌కు కేసు బదిలీ**

ఈ వ్యవహారంపై తొలుత ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. అనంతరం హైదరాబాద్ అడిషనల్ కమిషనర్ (క్రైమ్స్) ఆదేశాల మేరకు సమగ్ర దర్యాప్తు కోసం కేసును సిటీ సైబర్ క్రైమ్ విభాగానికి బదిలీ చేసి రీరిజిస్టర్ చేసినట్లు సమాచారం. భద్రతా సమాచారం సోషల్ మీడియాకు ఎలా చేరింది, దాన్ని ఎవరు అందించారు అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# సమ్మక్క సాగర్‌కు త్వరగా ఎన్‌ఓసీ ఇవ్వాలి

- ఛత్తీస్‌గఢ్ సీఎంను కోరిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4 :**



సమ్మక్క-సారక్క బ్యారేజీగా పిలిచే సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు అనుమతిని (ఎన్‌ఓసీ) వీలైనంత త్వరగా జారీ చేయాలని నీటిపారుదల, ఆహార, పౌర సరఫరాల శాఖల మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాన్ని కోరారు. న్యూఢిల్లీలో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయితో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమావేశమై ప్రాజెక్టుపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఛత్తీస్‌గఢ్‌లో ముంపునకు గురయ్యే భూములు, ఇళ్లకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి నష్టపరిహారం చెల్లిస్తుందని, అవసరమైతే పరిహార నిధులను ముందుగానే జమ చేసేందుకు కూడా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. రెండు రాష్ట్రాల ప్రయోజనాలను పరిరక్షిస్తూ, పరస్పర సహకారం, సంప్రదింపుల ద్వారా పెండింగ్ అంశాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకుందామని విజ్ఞప్తి చేశారు. సమ్మక్క సాగర్‌కు సంబంధించిన బ్యాక్‌వాటర్ ప్రభావం, ముంపునకు గురయ్యే భూములు, నివాస గృహాలు, బాధిత కుటుంబాలకు చెల్లించాల్సిన పరిహారం, ఛత్తీస్‌గఢ్ నుంచి రావాల్సిన ఎన్‌ఓసీపై విస్తృతంగా చర్చించారు. ముంపు ప్రభావిత కుటుంబాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగకుండా అమలులో ఉన్న నిబంధనల ప్రకారం భూములు, ఇళ్లు, ఇతర ఆస్తులకు పరిహారాన్ని అంచనా వేసి పూర్తిస్థాయిలో చెల్లిస్తామని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హామీ ఇచ్చారు. బ్యారేజీలో పూర్తి జలాశయ మట్టం వరకు నీటిని నిల్వ చేసి, నిర్దేశిత సాగునీటి ప్రయోజనాలను రైతులకు అందించేందుకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం సహకరించాలని కోరారు.

**సమ్మక్క సాగర్ ప్రాజెక్టు ప్రత్యేకతలు**

ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం వద్ద గోదావరి నదిపై నిర్మించారు. బ్యారేజీ పొడవు 1,143 మీటర్లు కాగా, 59 రేడియల్ గేట్లను ఏర్పాటు చేశారు. పూర్తి జలాశయ మట్టం +83 మీటర్ల వద్ద 6.94 టీఎంసీల నీటిని నిల్వ చేసేలా రూపొందించారు. సాగునీటి అవసరాల కోసం గోదావరి నుంచి 46.96 టీఎంసీల నీటిని మళ్లించడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం.

**ఆయకట్టు స్థిరీకరణ – నీటి పంపకాలు**

అసలు నీటి వనరు నుంచి తగినంత నీరు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న శ్రీరాం సాగర్ ప్రాజెక్టు రెండో దశ పరిధిలోని 5 జిల్లాల ఆయకట్టును స్థిరీకరించనున్నారు. సూర్యాపేట జిల్లాలో 2,34,199 ఎకరాలు, మహబూబాబాద్ జిల్లాలో 96,494 ఎకరాలు, ఖమ్మం జిల్లాలో 85,774 ఎకరాలు, వరంగల్ జిల్లాలో 22,422 ఎకరాలు, జనగామ జిల్లాలో 1,111 ఎకరాలు, రామప్ప-పాకాల అనుసంధాన కాలువ ద్వారా ములుగు జిల్లాలో 8,000 ఎకరాలు, వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలో 22,000 ఎకరాల కొత్త ప్రాంతాలకు సాగునీరు అందించనున్నారు. దేవాదుల ఎత్తిపోతల పథకం పరిధిలోని కొంత ఆయకట్టును స్థిరీకరించడంతోపాటు మార్గమధ్యంలోని గ్రామాల తాగునీటి అవసరాలను కూడా తీర్చనున్నారు.

**ప్రాజెక్టు నేపథ్యం & అనుమతుల ప్రస్థానం**

2009లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పి.వి.నరసింహారావు కంతనపల్లి సుజల స్రవంతి పథకానికి అనుమతి లభించింది. 2017లో రీఇంజినీరింగ్‌లో భాగంగా బ్యారేజీ నిర్మాణ స్థలాన్ని తుపాకులగూడెంకు మార్చి పరిపాలనా అనుమతులు మంజూరు చేశారు. 2020లో ప్రాజెక్టుకు 'సమ్మక్క సాగర్'గా నామకరణం చేసి పర్యావరణ అనుమతులు సాధించారు. 2021లో సమగ్ర ప్రాజెక్టు నివేదికను కేంద్ర జల సంఘానికి సమర్పించారు. 2024 డిసెంబర్‌లో సవరించిన పరిపాలనా అనుమతులు జారీ అయ్యాయి. సాంకేతిక అనుమతులు వచ్చినప్పటికీ ఛత్తీస్‌గఢ్ నుంచి ఎన్‌ఓసీ రాకపోవడంతో అంతర్రాష్ట్ర అంశాల పరిశీలన పెండింగ్‌లో ఉంది.

**రూ. 9.883 కోట్లతో బ్యాక్‌వాటర్ అధ్యయనం**

సమ్మక్క సాగర్ వల్ల ఛత్తీస్‌గఢ్‌లో ఏర్పడే బ్యాక్‌వాటర్ ప్రభావాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం రూ. 9.883 కోట్లను ఛత్తీస్‌గఢ్ జలవనరుల శాఖకు చెల్లించింది. డీజీపీఎస్ సర్వేలు పూర్తయినట్లు ఛత్తీస్‌గఢ్ జలవనరుల శాఖ తెలియజేసింది. ప్రస్తుతం లైడార్ డ్రోన్ సర్వేలు, క్షేత్రస్థాయి సమాచార సేకరణ కొనసాగుతున్నాయని, వీటి ఆధారంగా ముంపు ప్రభావిత ప్రాంతాలు, భూములు, ఆస్తుల వివరాలను నిర్ధారించి పరిహార ప్రక్రియ చేపడతారు. రెండు రాష్ట్రాల మధ్య నిరంతర సంప్రదింపుల ద్వారా పెండింగ్ అంశాలను పరిష్కరించి సమ్మక్క సాగర్‌ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడమే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు.

# శ్రీ విద్య పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**పాపన్నపేట, సెప్టెంబర్ 04 సిరి న్యూస్ :**



పాపన్నపేట మండల కేంద్రంలోని శ్రీవిద్య పాఠశాల లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణం లో జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషాధారణలతో అలంకరించి ప్రత్యేక ఆకర్షణంగా నిలిచారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ రవీందర్ గుప్తా పూజలు నిర్వహించి అనంతరం పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఉట్టి కొట్టే విద్యార్థులు విశేష ఉత్సాహాన్ని నింపాయి. విద్యార్థులు పోటీ పడుతూ ఉట్టి కొట్టారు. చిన్నారుల నృత్యాలు, సాంప్రదాయ ప్రదర్శనలు తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలు నైతిక విలువలను పిల్లలకు చిన్నతనం నుంచే అలవర్చడానికి ఇటువంటి ఉత్సవాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. శ్రీకృష్ణుని జీవితం మనకు ధర్మం, సమయస్ఫూర్తి, సోదర భావాన్ని నేర్పుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ విటలాక్షప్ప, సుమన్, వీటిలో నిఖిత, కృష్ణ ఉపాధ్యాయులు జ్యోతి ప్రధాన్, విలాస్, ఆర్గిల్, వసుంధర, ఇందిరా, సుజాత, వనజ, గౌతమి, స్రవంతి, అశ్విని,నిర్మల, సునీత, ప్రియాంక, విజయ, దుర్గ, లావణ్య, షీలా, అనురాధ, పల్లవి, తదితరులు పాల్గొన్నారు....

# శ్రీ కృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు.



**సదాశివపేట. సెప్టెంబర్ 4. (సిరిన్యూస్)**

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా సదాశివపేటలోని కృష్ణ మందిరంలో శుక్రవారం ఉదయం మంగళ స్నానాలు అనంతరం మధ్యాహ్నం మంగళహారతి శ్రీ కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఓదెల కవిత గుప్తా, ఓదెల శ్యాంసుందర్ గుప్తా, మల్లికార్జున రాజు, నాగేష్ భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కౌన్సిలర్లు నాగుల మానెమ్మ ,
అనిత విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హారతి కార్యక్రమం చేపట్టడం జరిగింది.
ఈ కార్యక్రమంలో చుట్టుప్రక్కల గ్రామస్తులు సదాశివపేటలోని ప్రజలు అత్యధికంగా పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందడం జరిగింది.

# ఎయిర్ పోర్టును ముంచెత్తిన వరద

- **ఢిల్లీకి రెడ్ అలర్ట్ జారీ చేసిన ఐఎండీ**

**ఢిల్లీ, సెప్టెంబర్ 4 :**

దేశ రాజధాని ఢిల్లీకి రెడ్ అలర్ట్ జారీ చేసింది ఐఎండీ. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. శుక్రవారం మధ్యాహ్నం నుంచి అక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్నాయి. అనేక ప్రాంతాల్లో నీరు సగటున చేరింది. మోకాలి లోతులో వరద నీరు నిలిచి పోయింది. ఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్టును కూడా వరద నీరు ముంచెత్తింది. దీంతో విమానాల రాకపోలకు ఇబ్బంది ఎదురవుతోంది. విమానాలు 17 నిమిషాలు ఆలస్యంగా నడు స్తున్నాయి. సాయంత్రం రావాల్సిన పలు విమానాలను అధికారులు దారి మళ్లించారు. ఎయిర్పోర్టులో నీరు చేరిన దృశ్యాలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఢిల్లీతో పాటు హరియాణా, చండీగఢ్ ప్రాంతాల్లో, యూపీలోని కొన్ని ప్రాంతాల్లో శనివారం కూడా భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు ఐఎండీ పేర్కొంది. ఈశాన్య మధ్యప్రదేశ్లో అల్పపీడన ద్రోణి కారణంగా సెంట్రల్ ఇండియాలో వర్షాలు కురుస్తున్నాయి.

# వీరభద్ర విద్యాలయంలో కృష్ణాష్టమి సందడి



**మునిపల్లి, సెప్టెంబర్ 4 (సిరి న్యూస్):**

మునిపల్లి మండలం కంకోల్ గ్రామంలోని శ్రీ వీరభద్ర విద్యాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని బృందావనాన్ని తలపించేలా అందంగా అలంకరించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ముస్తాబై వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిన్నారుల కృష్ణుడి వేషధారణలు, సంప్రదాయ వస్త్రధారణలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు పాటలు, నృత్యాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. తల్లిదండ్రులు హాజరై పిల్లల ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించి ఆనందం వ్యక్తం చేశారు.పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సమన్వయంతో కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి.

# జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక









- **గుమ్మడిదల మండల నుండి నలుగురు**

**గుమ్మడిదల, సెప్టెంబర్ 4 (సిరి న్యూస్ ):**

జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహిస్తున్న గురుపూజోత్సవం సందర్భంగా గుమ్మడిదల మండలానికి చెందిన నలుగురు ఉపాధ్యాయులు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో విశేష కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు ఈ అరుదైన గుర్తింపు లభించింది. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా కానుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. నీరజ, నల్లవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
బయో సైన్స్ ఉపాధ్యాయులు కే. రాజారెడ్డి, కానుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయులు యు. అప్పిరెడ్డి, మంబాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. విజయ్ కుమార్ ఎంపికైనట్లు మండల విద్యాధికారి పోలీణ తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు. గుమ్మడిదల మండలానికి చెందిన నలుగురు ఉపాధ్యాయులు జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం మండలానికి గర్వకారణమని పలువురు పేర్కొన్నారు.

# జగద్గురు నీలకంఠ మహాస్వామి చతుర్ధ వార్షిక పుణ్యాస్మరణోత్సవం



**సదాశివపేట. సెప్టెంబర్ 4. (సిరిన్యూస్) స**

దాశివపేట పట్టణంలోని పెద్ద మఠం పీఠాధిపతులు నిరంజన ప్రణవ స్వరూపులు జగద్గురువులు నీలకంఠ మహాస్వామి చతుర్ధ వార్షిక పుణ్య స్మరణోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయము ఎనిమిది గంటలకు స్థానిక పెద్దమటము నుండి శివనామస్మరణతో మహేశ్వరి టాకీస్ వద్ద ఉన్నటువంటి గురువు గదిగే వరకు చేరుకొని గురు ప్రార్ధన మహన్యాస పూర్వక రుద్రాభిషేకం నిర్వహించినట్లు పెద్ద మఠం నిర్వాహకులు లింగానంద్ స్వామి అన్నారు. ధార్మిక కార్యక్రమంలో ష.బ్ర.108 వీరేశ్వర శివాచార్య మహాస్వామి ధనసిరి, డాక్టర్ రంజోలు రాచయ్య స్వామి, ధార్మిక సందేశాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం చౌకీమఠం అధ్యక్షులు చీల మల్లన్న, ఎడ్ల బజార్ అధ్యక్షులు గండిగ రాజు, ప్రధాన కార్యదర్శి పిల్లోడు విశ్వనాథం, సంగారెడ్డి మాజీ అధ్యక్షులు మధుశేఖర్, సమాజ సభ్యులు, అర్చక బృందం భక్తాదులు. ఈ కార్యక్రమంలో పాల్గొని నీలకంఠ మహాస్వామి పాదపద్మములకు నమస్కరించి తీర్ధప్రసాదాలు స్వీకరించినట్లు నిర్వాహకులు తెలియజేశారు.

# ప్రజల మనిషి కొరవి కృష్ణస్వామి

- **జయంతి వేల మిన్నంటిన జ్ఞాపకాలు**
- **ఆశయాల బాటలో పయనిద్దాం**
- **కొరవి కృష్ణస్వామి కి ఘన నివాళి**
- **నీలం మధు ముదిరాజ్**

**పటాన్ చెరు సెప్టెంబర్ 04 సిరి న్యూస్**

కొరవి కృష్ణస్వామి ముదిరాజ్, జయంతి పురస్కరించుకొని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సబండ వర్గాల స్వరమై సమాజ పురోగతికి శ్రమించిన ధీరుడు కొరవి అని ఆయన అన్నారు. ప్రజల మనిషి కొరవి కృష్ణస్వామి జయంతి వేల మిన్నంటిన జ్ఞాపకాలు అక్కుల పోరాట యోధుడు కొరవి కృష్ణభస్వామి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. సమాజానికి ఆయన చేసిన సేవలు కలకాలం గుర్తుంటాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంఆర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్లపై వంటావార్పు తో బీఆర్ఎస్ నిరసన...





- **ప్రతి ఇంటిని సంక్షోభంలోకి నెట్టిన ప్రభుత్వం..**
- *** ప్రభుత్వ తీరుపై మండిపడ్డ దేశపతి శ్రీనివాస్**
- **10 సంవత్సరాల అభివృద్ధిలో భాగమే ఈ మాసాయిపేట్ మండల ఏర్పాటు**
- **సునీత లక్ష్మారెడ్డి**

**వెల్దుర్తి, సెప్టెంబర్ 04, (సిరి న్యూస్ ):**



ప్రజా సంక్షేమానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం బాధ్యత యూతంగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అండగా నిలుస్తే... ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలపై కనికరం లేకుండా ప్రతి ఇంటిని సంక్షోభానికి గురి చేసిందని నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వం 1000 రోజుల పాలన వైఫల్యాలను ఎండగడుతూ బీఆర్ఎస్ చేపడుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మాసాయిపేట మండలం కేంద్రంలో రహదారిపై చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఉద్యోగ సంఘాల నాయకుడు దేవి శ్రీ ప్రసాద్,ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాసాయిపేట్ మండల పార్టీ శ్రేణులతో కలిసి వంటావార్పుతో నిరసన చేపట్టారు. ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పై ఉన్న అక్కసును తెలంగాణ ప్రజలపై రుద్దడం సమంజసం కాదని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో విద్యార్థులు మహిళలు ప్రత్యేక గుర్తింపునిస్తూ నర్సాపూర్ నియోజకవర్గంలో షాదీ ముబారక్, కళ్యాణ్ లక్ష్మి, తోపాటు విద్యార్థిని విద్యార్థుల ఉన్నత విద్యా విధానాన్ని పెంపొందిస్తూ అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. తులం బంగారం, విద్యార్థులకు స్కూటీలు ఇలా 420 దొంగ హామీలు ఇచ్చి అధికారం రాగానే మితిమీరిన అహంకారంతో రేవంత్ రెడ్డికి ప్రజల కు ఇచ్చిన హామీలు గుర్తు రావడంలేదని ఎద్దేవా చేశారు. పూటకు ఒకసారి కేసీఆర్ ను తిట్టడం తప్ప ప్రజలకు చేసిన మేలు ఏం లేదని వారు మండిపడ్డారు.ప్రజల పక్షాన బీఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని వారు భరోసా ఇచ్చారు. మాజీ సర్పంచ్ నాగరాజు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను, వృద్ధులను, రైతులను అలాగే వికలాంగులను, కూడా మోసం చేసి పబ్బం గడుపుతుందని ఈ రాక్షస పాలనకు వెయ్యి రోజుల పాల పండుగ చేసుకోవడం సిగ్గుచేటు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ శివంపేట్ ఎంపీపీ హరికృష్ణ, మాసాయిపేట్ మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగరాజు, వెల్దుర్తి మండల పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, మెదక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్, మాజీ జడ్పీ కో ఆప్షన్ నెంబర్ మన్సూర్, అశోక్ గౌడ్, వెల్దుర్తి సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రంగి కృష్ణ, అశోక్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రంగారెడ్డి, శ్రీనివాస్ నాయక్, నాయకులు మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



# గర్భగుడి వద్ద ఒక్కసారిగా గుమ్మి కూడుతున్న భక్తులు

- బొంతపల్లి వీరభద్రస్వామి ఆలయంలో భక్తుల ఇబ్బందులు
- నువ్వా నేనా అన్నట్లు తోపులాట
- పర్యవేక్షణ పెంచి సిబ్బందిని నియమించాలని భక్తుల విజ్ఞప్తి
- దర్శనానికి వచ్చిన వారిని కలవరపెడుతున్న కోతుల తాకిడి

**గుమ్మడిదల, సెప్టెంబర్ 4 ( సిరి న్యూస్):**

శ్రావణమాసం సందర్భంగా గుమ్మడిదల మండల పరిధిలోని బొంతపల్లి శ్రీ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. ప్రముఖ శైవక్షేత్రాలలో ఒకటిగా పేరుగాంచిన ఈ ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు. అయితే భక్తుల రద్దీకి అనుగుణంగా క్యూలైన్ల నిర్వహణ, పర్యవేక్షణ లేకపోవడంతో దర్శన సమయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని భక్తులు వాపోతున్నారు. ప్రత్యేకించి శ్రావణమాసం చివరి శుక్ర, శని, ఆది, సోమవారాల్లో భక్తుల రద్దీ మరింత పెరుగుతోంది. శుక్రవారం కృష్ణాష్టమి సెలవు దినంతో పాటు శ్రావణ శుక్రవారం కావడంతో ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ క్రమంలో గర్భగుడి ప్రవేశ ద్వారం వద్ద సరైన క్యూలైన్ ఏర్పాటు లేకపోవడం, సిబ్బంది పర్యవేక్షణ లోపించడం వల్ల ఒక్కసారిగా భక్తులు గుమికూడుతున్నారు. భక్తులు క్యూలైన్ ద్వారా ముందుగా గణపతి స్వామిని దర్శించుకుని, యూ టర్న్ ద్వారా గర్భగుడిలోకి ప్రవేశించే విధానం ఉన్నప్పటికీ, ఆ ప్రాంతంలో సరైన మార్గనిర్దేశం లేకపోవడంతో రద్దీ పెరిగి తోపులాటకు దారితీస్తోందని పలువురు తెలిపారు. ముఖ్యంగా మహిళలు, చిన్నారులు, వృద్ధులు ఇలాంటి పరిస్థితుల్లో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని భక్తులు పేర్కొంటున్నారు.

**క్యూలైన్ వ్యవస్థను పటిష్టం చేయాలి**

భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని గర్భగుడి పరిసర ప్రాంతంలో అదనపు బారికేడ్లు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. రద్దీ ఎక్కువగా ఉండే రోజుల్లో ఆలయ సిబ్బందిని క్యూలైన్ల వద్ద నియమించి, నిరంతరం పర్యవేక్షణ చేపట్టాల్సిన అవసరం ఉందని అంటున్నారు. ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపడితే ఎటువంటి తోపులాటలకు అవకాశం లేకుండా భక్తులు ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకునే అవకాశం ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.



**కోతులతో పడరాని పాటలు**

ఆలయ ప్రాంగణంలో కోతుల తాకిడి కూడా భక్తులను తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది. భక్తుల సౌకర్యార్థం ఆలయంలో కొన్ని ప్రాంతాల్లో జాలీలు ఏర్పాటు చేసినప్పటికీ, కోతుల సంచారం కొనసాగుతుండడంతో దర్శనానికి వచ్చిన వారు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా పిల్లలతో వచ్చిన కుటుంబాలు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. స్వామివారిని, అమ్మవారిని ప్రశాంతంగా దర్శించుకోవాల్సిన సమయంలో కోతుల నుంచి జాగ్రత్తపడాల్సి వస్తోందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతుల బెడదను నివారించేందుకు సంబంధిత శాఖల సహకారంతో శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. భక్తుల భద్రత, సౌకర్యమే ప్రధానంగా ఆలయ అధికారులు రద్దీ ఉన్న రోజుల్లో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. క్యూలైన్లను క్రమబద్ధీకరించడం, అదనపు సిబ్బందిని నియమించడం, గర్భగుడి వద్ద పర్యవేక్షణ పెంచడం, కోతుల సమస్యకు పరిష్కారం చూపడం ద్వారా బొంతపల్లి వీరభద్రస్వామి ఆలయానికి వచ్చే వేలాది మంది భక్తులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా దర్శనం చేసుకునే అవకాశం ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు.

# స్వర్గీయ చిలుముల విఠల్ రెడ్డి జయంతి సందర్భంగా ఘన నివాళులు

- దోమడుగు, గుమ్మడిదలలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు

**గుమ్మడిదల, సెప్టెంబర్ 4( సిరి న్యూస్ ):**

నర్సాపూర్ నియోజకవర్గాన్ని ఐదు పర్యాయాలు పరిపాలించిన స్వర్గీయ చిలుముల విఠల్ రెడ్డి గారి జయంతి సందర్భంగా మున్సిపాలిటీ కేంద్రమైన గుమ్మడిదలతో పాటు దోమడుగులో శుక్రవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని చిలుముల విఠల్ రెడ్డి సమాజానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వర్గీయ చిలుముల విఠల్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్వర్గీయ చిలుముల విఠల్ రెడ్డి ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజా జీవితంలో సేవలు అందించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచిన ఆయన సేవలను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల అభివృద్ధి, సామాజిక సేవ, వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం ఆయన చూపిన చొరవ చిరస్మరణీయమని పేర్కొన్నారు. నాయకత్వం అంటే కేవలం పదవులు అనుభవించడం కాదని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వారి కోసం నిరంతరం పని చేయడమేనని విఠల్ రెడ్డి తన జీవితంతో నిరూపించారని తెలిపారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ద్వారా మాత్రమే ఆయనకు నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, విద్యా ప్రోత్సాహం, సామాజిక చైతన్యం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని సుహాసిని రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకున్న నాయకులు భౌతికంగా మన మధ్య లేకపోయినా, వారి సేవలు, ఆశయాలు ఎప్పటికీ సజీవంగానే ఉంటాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి విమల, సీపీఐ మండల కార్యదర్శి బాల్ రెడ్డి, కుమ్మరి సత్తయ్య, సత్యనారాయణ, కరుణాకర్ రెడ్డి, స్వేచ్ఛ రెడ్డి, వెంకటేష్, వినోద్, రామకృష్ణతో పాటు పలువురు నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# గ్రామ సర్పంచ్ కు తెలియకుండా సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

- మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి తీరు పట్ల నిరసన.
- వెంకటాపూర్ గ్రామానికి చెందిన చెక్కును వేరే మండలంలో ఎలా ఇస్తారు?
- ఆర్.వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ వెంకు గారి ఉమా సంజీవరెడ్డి

**రామాయంపేట, సెప్టెంబర్ 4 (సిరి న్యూస్)**

తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, తన గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి వేరే మండలంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి మహేందర్ రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేయడం ఎంతవరకు సమంజసమని రామాయంపేట మండలం ఆర్ వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ వెంకుగారి ఉమా సంజీవరెడ్డి తెలిపారు. శుక్రవారం నాడు నిజాంపేట మండల కేంద్రంలో ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి తన చేతుల మీదుగా వెంకటాపూర్ గ్రామానికి చెందిన వెంకుగారి ప్రతాపరెడ్డి కి సీఎం రిలిఫ్ ఫండ్ కింద 50 వేల రూపాయల చెక్ ను పంపిణీ చేయడం జరిగిందనీ సర్పంచ్ తెలిపారు. ఈ విషయంలో మహేందర్ రెడ్డి కనీసం గ్రామ సర్పంచ్ గా ఉన్న తనకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, గ్రామానికి చెందిన పార్టీ నాయకుడు వెంకు గారి శ్రీధర్ రెడ్డితో కలిసి ఇవ్వడం సరైన పద్ధతి కాదని ఆమె తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి మండల అధ్యక్షుడిగా ఉన్న మహేందర్ రెడ్డి తమకు ఎలాంటి సమాచారం అందించడం లేదని, గ్రామ సర్పంచ్ కు తెలియకుండా అతనే పెత్తనం తీసుకోవడం పట్ల ఆమె అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని తాను ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. వెంకటాపూర్ గ్రామానికి సంబంధించిన చెక్కును వేరే మండల కేంద్రమైన నిజాంపేటలో ఇవ్వడం ఏంటని సర్పంచ్ వెంకు గారి ఉమా సంజీవరెడ్డి ప్రశ్నించారు.



# మంజీరా విద్యాలయంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**రామాయంపేట, సెప్టెంబర్ 4 (సిరి న్యూస్)**

రామాయంపేట పట్టణంలోని మంజీర విద్యాలయంలో శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీకృష్ణుని దివ్యచరిత్రను , శ్రీకృష్ణుడు జన్మించినప్పటి నుండి గోకులలో చేసిన చిలిపి చేష్టలను తో పాటు గోవర్ధన గోవర్ధనగిరి నెత్తి గోపులాని ఎలా కాపాడాడు కన్నుల కట్టినట్టు చూపించారు. శ్రీకృష్ణ పూజ అనంతరం మోహన్ పంతులు విద్యార్థులకు శ్రీకృష్ణుని చిలిపి చేష్టలను వివరించారు.శ్రావణమాసంలో లభించే పండ్లు, శొంఠి, బెల్లం కలిపిన వెన్న, మీగడ, మీగడ వంటి రుచికరమైన పదార్థాలు, వంటకాలు స్వామివారికి నైవేద్యంగా పెట్టారు. శ్రీకృష్ణుడి విగ్రహాన్ని అందంగా అలంకరించి, ఊయలలో పడుకోబెట్టి ఊపుతూ రకరకాల పాటలు, శ్రావ్యమైన కీర్తనలు పాడారు. చిన్నారి విద్యార్థిని విద్యార్థులు గోపిక మరియు శ్రీకృష్ణ వేషాదరణలో వచ్చి చూపరులను ఆకట్టుకున్నారు. అలాగే శ్రీకృష్ణ గోపికలచే ఉట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి హెడ్మాస్టర్ సురేష్ సంధ్య, శ్రీలత, శ్రీజ , భావన శ్రీనివాస్ జయప్రకాష్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.






# ముదిరాజుల అభ్యున్నతికి పాటుపడిన కృష్ణస్వామి



**జయంతి వేడుకలు**

**గుమ్మడిదల, సెప్టెంబర్ 4( సిరి న్యూస్):**

ముదిరాజ్ సంఘం వ్యవస్థాపకులు, హైదరాబాద్ తొలి మేయర్ శ్రీ కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి సందర్భంగా గుమ్మడిదల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కాశబోయిన ఆంజనేయులు మాట్లాడుతూ కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ సమాజ అభ్యున్నతి కోసం ఎనలేని సేవలు అందించిన గొప్ప మహనీయుడని కొనియాడారు. ముదిరాజ్ కులస్తుల ఐక్యత, సామాజిక అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. హైదరాబాద్ తొలి మేయర్‌గా సేవలందిస్తూ ప్రజా సంక్షేమం, నగర అభివృద్ధికి విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ముదిరాజ్ సమాజం ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని విద్య, ఉపాధి, సామాజికంగా అభివృద్ధి చెందేందుకు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువత కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సింలు, విట్టల్, చిన్న శంకర్, ధనంజయ్, శ్రీశైలం, నాగయ్య, రాము, బండాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు





- భక్తిశ్రద్ధలతో వేడుకల్లో పాల్గొన్న భక్తులు

**పాపన్నపేట్ సెప్టెంబర్ 4 సిరి న్యూస్ :**

మండల పరిధిలోని నాగుసానిపల్లి గ్రామంలో శ్రీ మురళీకృష్ణ దేవాలయం వద్ద కృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించి, స్వామివారికి వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఆలయ అర్చకులు ఉదయమే స్వామివారికి పంచామృతాలతో అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు అనంతరం ఉత్సవ విగ్రహాన్ని భక్తుల దర్శనార్థం ఏర్పాటు చేశారు. ప్రత్యేక పూజల అనంతరం స్వామివారిని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు ఊరేగింపు అనంతరం స్వామి వారిని తిరిగి ఆలయ ప్రాంగణానికి తీసుకువచ్చి కోలాటాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్యాం సుందర్ శర్మ, శ్రీనివాస్ జోష్, రామ్ శర్మతో పాటు ఏడుపాయల మాజీ చైర్మన్ పార్ష నర్సింలు, గుప్తా, ఇంద్రసేనారెడ్డి, యాబన్న, భారత్ గౌడ్, పల్లె సాయిబాబా, పార్ష మహేందర్, కర్చల శ్రీనివాస్ అంతు శ్రీనివాస్ దుర్గేష్, యాదగిరి, రవీందర్, తదితరులు పాల్గొన్నారు

# ఏడుపాయల దుర్గామాతను దర్శించుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్‌రెడ్డి

- అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి.

**పాపన్నపేట్ సెప్టెంబర్ 4 సిరి న్యూస్ :**

వనదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మ దేవేందర్‌రెడ్డి ఆకాంక్షించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల శ్రీ వనదుర్గా భవానీ మాత అమ్మవారిని శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న పద్మ దేవేందర్‌రెడ్డికి ఆలయ అర్చకులు, సిబ్బంది స్వాగతం పలికారు.అనంతరం అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా మెదక్ జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అమ్మవారి కృపతో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ సుభిక్షంగా జీవించాలని కోరుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు పద్మ దేవేందర్‌రెడ్డికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్, రామాయంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా నరేందర్, నాయకులు న్యాయవాది జీవన్ రావు, మెదక్ పట్టణ పార్టీ కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, కో కన్వీనర్ గడ్డమీద.కృష్ణ గౌడ్ మాజీ కౌన్సిలర్ ఆర్కే శ్రీనివాస్,ఆలయ అర్చకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## రామచంద్రపురంలో సందడి చేసిన

# హెబ్బా పటేల్..

**షాపింగ్ ఎగ్జిబిషన్ ప్రారంభం..**




**రామచంద్రపురం, సెప్టెంబర్ 4 (సిరి న్యూస్):**
రామచంద్రపురంలోని శ్రీ కన్వెన్షన్‌లో చెన్నై షాపింగ్ మాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'సేల్ కమ్ ఎగ్జిబిషన్' శుక్రవారం ప్రారంభమైంది. సినీ హీరోయిన్ హెబ్బా పటేల్ ముఖ్య అతిథిగా హాజరై ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఎగ్జిబిషన్‌లో వివిధ రకాల వస్త్రాలు, ఫ్యాషన్ ఉత్పత్తులు తదితర వస్తువులను అందుబాటులో ఉంచారు. వినియోగదారులను ఆకట్టుకునేలా ప్రత్యేక సేల్, ఆఫర్లు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. పది రోజుల పాటు ఎగ్జిబిషన్ కొనసాగుతుందని పేర్కొన్నారు. రామచంద్రపురం, పరిసర ప్రాంతాల ప్రజలు ఎగ్జిబిషన్‌ను సందర్శించి తమకు నచ్చిన వస్తువులను కొనుగోలు చేసుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు.

## రామాయంపేట లో ఘనంగా

# శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



- **ఐదు సంవత్సరాలుగా యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు**

**రామాయంపేట, సెప్టెంబర్ 4 (సిరి న్యూస్)**
రామాయంపేట మండల కేంద్రంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో కాశగుట్ట మల్లికార్జున స్వామి దేవాలయం సమీపంలోని శ్రీకృష్ణ మందిరంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.
ఉదయం గోపాలకృష్ణుడికి పంచామృత అభిషేకాలు నిర్వహించి, అష్టోత్తర నామాలతో భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. అనంతరం పలు రకాల నైవేద్యాలను స్వామివారికి సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. గత ఐదు సంవత్సరాలుగా యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలతో పాటు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. శ్రీకృష్ణుని నామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో యాదవ సదర్ సంఘం అధ్యక్షులు గాయంతి కుమార్ యాదవ్, బేడ సంఘం అధ్యక్షులు ఎర్ర గొల్ల రమేష్ యాదవ్, అన్నమైన పోచయ్య యాదవ్, బసన్నపల్లి రాజు యాదవ్, గాయంతి మల్లయ్య యాదవ్,



## రేండ్లపల్లి సాయిబాబా

# మందిర 9వ వార్షికోత్సవం

**ఆలయ కమిటీ అధ్యక్షులు కోడూరు రాములు.**

**సదాశివపేట. సెప్టెంబర్ 4. (సిరిన్యూస్)**
సదాశివపేట మండలంలోని రేండ్లపల్లి గ్రామంలో సాయిబాబా మందిరంలో ఎనిమిదవ సంవత్సరం పూర్తి చేసుకొని 9వ సంవత్సరం వార్షికోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షులు కోడూరు రాములు తెలిపారు. గ్రామ ప్రజలు ఇట్టి భక్తులు ప్రతి ఒక్కరూ రావలసిందిగా కోరుతున్నామని అన్నారు. ఉదయము 5 గంటలకు సుప్రభాత సేవ, పల్లకి సేవ తదుపరి శ్రీ సాయినాధునికి భక్తులందరిచే స్వామివారి అభిషేక కార్యక్రమం ఉంటుందని, మధ్యాహ్నము 12 గంటలకు స్వామివారి మధ్యాహ్న హారతి అనంతరం



అన్నదాన కార్యక్రమం ఉంటుంది. కావున భక్తులందరూ కూడా స్వామివారి కృప కటాక్షలూ అందరు పొందాలని ఆలయ కమిటీ అధ్యక్షులు కోడూరి రాములు తెలిపారు.

# మాట తప్పని, మడమ తిప్పని కాంగ్రెస్ ప్రభుత్వం

- **కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలే రారాజులు.**
- **టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి.**

**సదాశివపేట. సెప్టెంబర్ 4. (సిరిన్యూస్)**
తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం 1000 రోజుల పాలన సందర్భంగా ప్రజా పాలన గడప గడపకు సంక్షేమ పథకాలు నిరుపేద కుటుంబంలో వెలుగుల రూపం. మాట తప్పని మడమ తిప్పని నాయకత్వం ప్రజా ప్రభుత్వం ప్రజల నమ్మకం తెలంగాణ ప్రగతికి సరికొత్త గమ్యంతో సదాశివపేట మండలంలో ఆరూర్ గ్రామం నుండి 400 వందల బైక్ ర్యాలీ ప్రారంభమై గ్రామాల మీదగా మెలిగిరి పేట్, సూరారం, తంగడపల్లి, మద్దికుంట, ఆత్మకూర్, పొట్టి పల్లి, కోల్కూర్, నిజాంపూర్, నంది కంది, మీదగా పెద్దాపూర్ గ్రామం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలే రారాజులని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడు కూడా మాట తప్పని మడమ తిప్పని విధంగా ఉంటుందన్నారు . ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడీల రాంరెడ్డి, సదాశివపేట బ్లాక్ అధ్యక్షుడు సిద్దన్న, సేవాదళ్ అధ్యక్షులు సందీప్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్ సర్పంచ్, సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, సర్పంచులు , సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మల్లికార్జున్,మధు, మగ్గదం, ఆశిరెడ్డి, మోహన్ గౌడ్, శంకరయ్య, షాబుద్దీన్, దుర్గాప్రసాద్, భారతమ్మ బాబు, అనిత శ్రీనివాస్, నికిత బిమ్బదర్ చారి, తులసి సత్యనారాయణ, మనీషాబాలరాజు గౌడ్, విజయలక్ష్మి శివానంద గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, సొసైటీ డైరెక్టర మండల నాయకులు, మాజీ జెడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుని చరిత్ర ఆచరణీయం

- **రంగంపేటలో ఘనంగా జన్మాష్టమి వేడుకలు**

**కొల్చారం, సెప్టెంబర్ 04(సిరి న్యూస్):**
జగద్రక్షకుడైన శ్రీకృష్ణుని చరిత్ర ప్రతి ఒక్కరూ ఆచరించదగినదని శ్రీ శతకోప సిద్ధాంత పీఠం, శ్రీ విల్లి పుత్తూరు మనవాల మహా ముని సన్నిధి 23వ పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ శతకోపముని రామానుజ జి ఆర్ స్వామి అన్నారు. కొల్చారం మండల వ్యాప్తంగా శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో కన్నుల పండువగా నిర్వహించారు. మండలంలోని రంగంపేట గ్రామంలో ఉన్న శ్రీ రంగనాయక స్వామి ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం మంజీరా నది నుంచి పవిత్ర జలాలను ఆలయానికి తీసుకువచ్చారు. అనంతరం పంచామృతాలు, మంజీరా జలాలతో స్వామివారికి శ్రీ శ్రీ శ్రీ



శతకోపముని రామానుజ జి ఆర్ స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరము శ్రీ రంగనాయక స్వామి, ఆల్వార్ ఆచార్యులకు తిరుమంజనం నిర్వహించారు. శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత చతుర్భుజ కృష్ణుడికి నవ కలశ స్థాపన చేసిప్రత్యేక తిరుమంజనం నిర్వహించారు. అనంతరం స్వామివారిని సుందరంగా అలంకరించి శ్రీకృష్ణ అష్టోత్తర శతనామార్చన చేపట్టారు.

**భక్తిశ్రద్ధలతో ప్రత్యేక సేవలు**

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా చిన్నారులతో ఉట్లోత్సవం నిర్వహించారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ, దీపోత్సవం, ఉంజల్ సేవ, ఏకాంత సేవ వంటి పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. జి ఆర్ స్వామి మాట్లాడుతూ.. శ్రీకృష్ణుడి జీవితం, ఆయన బోధనలు మానవాళికి ఎంతో విలువైన సందేశాన్ని అందిస్తాయని తెలిపారు. వేడుకల సందర్భంగా ఆలయ ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో కళకళలాడింది. భజనలు, కీర్తనలు, శ్రీకృష్ణ నామస్మరణలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముచింతల్ శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి శిష్య బృందం, ఆలయ భజన మండలి సభ్యులు, ఆలయ అభివృద్ధి సమితి సభ్యులు, రంగంపేట గ్రామ సర్పంచ్, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

- **- భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ నాయకులు**

**రామచంద్రపురం(పటాన్‌చెరు), సెప్టెంబర్ 4 (సిరి న్యూస్):**
పటాన్‌చెరు పట్టణంలోని శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మాజీ ప్రొటెం చైర్మన్ భూపాల్ రెడ్డి, రామచంద్రాపురం మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, భారతీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు శ్రీకృష్ణుడిని దర్శించుకుని ప్రజలకు శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు





తెలిపారు. శ్రీకృష్ణుడి ధర్మబోధనలు, భగవద్గీత సందేశం సమాజానికి ఎల్లప్పుడూ మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.
అనంతరం ఆదర్శ్ రెడ్డి బీరంగూడ ఆలయంలో నిర్వహించిన 39వ శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లోనూ పాల్గొని భక్తులతో కలిసి శ్రీకృష్ణుడిని పూజించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైఫల్యాలే విజయానికి బాటలు వేస్తాయి

- **గీతం హైదరాబాద్ టెడ్ఎక్స్‌లో వక్తల స్ఫూర్తిదాయక సందేశాలు**

**రామచంద్రపురం, సెప్టెంబర్ 4 (సిరి న్యూస్):**
హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం నిర్వహించిన టెడ్ఎక్స్ కార్యక్రమం విద్యార్థులకు స్ఫూర్తినిచ్చింది. 'స్థైర్యం, ఎదుగుదల' అంశంగా సాగిన కార్యక్రమంలో దాదాపు వంద మంది విద్యార్థులు పాల్గొన్నారు. సవాళ్లను స్వీకరించడం, వైఫల్యాల నుంచి నేర్చుకోవడం, మార్పును స్వీకరించడంపై వక్తలు తమ అనుభవాలను పంచుకున్నారు. భారత వైమానిక దళ మాజీ అధికారి ఎయిర్ మార్షల్ నానెశ్వర్




తివారీ, ప్రముఖ చిత్ర నిర్మాత బి.వి. నందిని రెడ్డి, ఇమేజ్ కన్సల్టెన్సీ నిపుణురాలు మిహికా భానోత్ ప్రసంగించారు. ఎయిర్ మార్షల్ నానెశ్వర్ తివారీ మాట్లాడుతూ సౌకర్యవంతమైన పరిధిని దాటి కొత్త అవకాశాలను స్వీకరించాలని సూచించారు. ధైర్యం, క్రమశిక్షణతో సవాళ్లను ఎదుర్కోవాలని తెలిపారు. బి.వి. నందిని రెడ్డి తన సినీ ప్రయాణాన్ని వివరిస్తూ ఎదురైన వైఫల్యాలు, అడ్డంకుల నుంచే ఎన్నో పాఠాలు నేర్చుకున్నానని చెప్పారు. "విజయం కంటే వైఫల్యమే ఎక్కువ నేర్పిస్తుంది" అని పేర్కొంటూ ఆత్మవిశ్వాసంతో లక్ష్యం వైపు సాగాలని యువతకు సూచించారు. మిహికా భానోత్ మాట్లాడుతూ భయం ఉన్నప్పటికీ ముందడుగు వేసే ధైర్యం కలిగి ఉండాలని, సరైన సమయం కోసం ఎదురుచూడకుండా ప్రయత్నం ప్రారంభించాలని సూచించారు. విద్యార్థుల నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమం ద్వారా నాయకత్వం, జట్టుకృషి, భావ వ్యక్తీకరణ, కార్యక్రమ నిర్వహణపై వారికి ప్రత్యక్ష అనుభవం లభించింది.

# సాయినగర్ సమస్యలపై ప్రత్యేక దృష్టి

- **వినతిపై సానుకూలంగా స్పందించిన పుష్పనగేష్**

**రామచంద్రాపురం, సెప్టెంబర్ 4 (సిరి న్యూస్):**
రామచంద్రాపురం డివిజన్ సాయినగర్ కాలనీ అధ్యక్షుడు రవికిరణ్ గౌడ్, కార్యవర్గ సభ్యులు శుక్రవారం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్‌ను కలిసి కాలనీ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. కాలనీలో రోడ్లు, బెల్‌మౌత్‌లు, బస్ డిపో రోడ్డు విస్తరణ, వీధిదీపాలు, విద్యుత్ స్తంభాలు, మంచినీటి సరఫరా, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు.
అలాగే సొసైటీ కార్యాలయం, పార్కు, ఓపెన్ జిమ్ ఏర్పాటు, అక్రమ ద్విచక్ర వాహనాల పార్కింగ్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పుష్పనగేష్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.



# తూ(్రపాన్ పోలీసుల హెచ్చరిక

- గొర్రెలు మేకల పశువుల షెడ్ల వద్ద భద్రతా చర్యలు తప్పనిసరి

**తూప్రాన్ సెప్టెంబర్ 04 సిరి న్యూస్**

తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని అల్లాపూర్ కు చెందిన నరేందర్ అనే వ్యక్తి చెందిన 5 మేకలను గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు మేకలను దొంగిలించి నట్టు నరేందర్ పోలీసులకు ఫిర్యాదు ఇచ్చాడు ఫిర్యాదు మేరకు తూప్రాన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నిందితులను గుర్తించేందుకు అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతోంది పరిసర ప్రాంతాల్లోని సిసి కెమెరాల ఫుటేజీని పరిశీలిస్తూ అనుమానితుల కదలికలపై నిఘా ఏర్పాటు చేశామని ఎస్ఐ గంగరాజు తెలిపారు తూప్రాన్ పోలీసుల సూచనలు మేకలు గొర్రెల పశువుల పెంపకం దారులు రాత్రి సమయంలో సురక్షితమైన షెడ్లలో ఉంచాలి షెడ్ల వద్ద వీలైనంత వరకు సి సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి లేదా రాత్రి సమయంలో గమనిస్తూ ఉండాలి అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి లేదా 100 నెంబర్ కు డయల్ చేయాలి గ్రామాల్లో పశువుల దొంగతనాల నివారణకు ప్రజలు పోలీసులతో సహకరించాలి ప్రజల అప్రమత్తతతో పశువుల దొంగతనాలను నివారించవచ్చునని తూప్రాన్ ఎస్ఐ గంగరాజు సూచించారు



# చేతిలో కర్ర తలపై నెమలి పించం

- ఆకట్టుకున్న చిన్నారుల ఉట్టి కొట్టే పోటీలు
- అంబరాన్నంటిన కృష్ణాష్టమి వేడుకలు

**అమీన్పూర్ సెప్టెంబర్ 04 సిరి న్యూస్**

శ్రీ కృష్ణ జన్మాష్టమి (కృష్ణాష్టమి) పర్వదినాన్ని పురస్కరించుకుని వేడుకలు ఊరు వాడ అత్యంత వైభవంగా ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిర్వహించారు. అమీన్పూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలోని కిష్టారెడ్డిపేట లో అత్యంత వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి సంబరాలు ఘనంగా నిర్వహించారు. వేకువ జాము నుంచి ఆలయాల వద్ద భక్తుల సందడి నెలకొనగా మంగళ వాయిద్యాలు, విష్ణు సహస్రనామ పారాయణలు శ్రీ కృష్ణ నామస్మరణలతో వీధులన్నీ మార్మోగాయి. మురిపించిన చిన్నారి కృష్ణులు, వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా చిన్నారుల వేషాధలను నిలిచాయి పట్టు వస్త్రాలు తలపై నెమలి పించం చేతిలో పిల్లనగ్రోవి ధరించి కృష్ణుడిగా రాధమ్మలుగా తీర్చిదిద్దిన చిన్నారుల రూపాలు కనివిందు చేశాయి.



**గల్లి గల్లి లో చిన్నారుల చిలిపి లీలలు మురిపించాయి.**

ఉత్సాహభరితంగా ఉట్టి సమరం సాయంత్రం వేళ యువకులు గోపాలురు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న ఉట్టికొట్టే పోటీలు ఉషారెత్తించాయి, డప్పు దెబ్బలు భక్తి పాటల మధ్య గోపికలు నీళ్లు చల్లుతుండగా యువకులు పిరమిడ్లుగా ఏర్పడి ఉట్టి కొట్టే ఘట్టం ప్రజలను విశేషంగా అలరించింది. సమాజంలో మంచిని పెంచి చెడును అనిచివేయాలని శ్రీకృష్ణుడి గీతా సందేశం ఎప్పటికీ ఆచరణీయమని నాయకులు ప్రముఖులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహిళలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గోకులంలో గోవిందుడు.!

- కన్నుల పండుగగా కృష్ణాష్టమి వేడుకలు
- కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న పద్మ దేవేందర్‌రెడ్డి..
- అలరించిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు...
- చిన్నారులతో కలిసి కోలాటం ఆడిన మాజీ డిప్యూటీ స్పీకర్..

**మెదక్ సెప్టెంబర్,04(సిరి న్యూస్)**

చిన్ని కృష్ణయ్య జయంతి సందర్భంగా కృష్ణాష్టమి వేడుకలు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం కన్నుల పండుగగా నిర్వహించారు.మెదక్ చేగుంట రహదారి మార్గంలోని శంకరంపేట మండల కేంద్రంలో గల శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం గుట్ట వద్ద శ్రీకృష్ణ ధ్యాన మందిర్ శ్రీ గోకులంలో శ్రీకృష్ణాష్టమి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్‌రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీకృష్ణాష్టమి సందర్భంగా చిన్నారులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చిన్నారుల నృత్యాలను పద్మ దేవేందర్‌రెడ్డి ఆసక్తిగా తిలకించి వారిని అభినందించారు. చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. వేడుకల్లో భాగంగా చిన్నారులతో కలిసి పద్మ దేవేందర్‌రెడ్డి ఉత్సాహంగా కోలాటం ఆడారు. చిన్నారులతో మమేకమై కోలాటంలో పాల్గొని సందడి చేశారు. దీంతో అక్కడి వాతావరణం మరింత ఉత్సాహభరితంగా మారింది. చిన్నారులు, భక్తులు ఆమెతో కలిసి ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పద్మ దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. శ్రీకృష్ణుడి బోధనలు సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. భగవద్గీత ద్వారా శ్రీకృష్ణుడు అందించిన సందేశాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. చిన్నారులకు చిన్ననాటి నుంచే ఆధ్యాత్మిక, సాంస్కృతిక విలువలను అలవర్చాలని సూచించారు. శ్రీకృష్ణుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని పద్మ దేవేందర్‌రెడ్డి ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించడం ద్వారా ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందుతుందని తెలిపారు. మెదక్ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ లో కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీ కృష్ణ గోపిక ల వేశాధారణలో ఉట్టికొట్టి సంబరాలు చేసుకున్నారు.ఈకార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు పూలపల్లి యాదగిరి యాదవ్, నాయకులు లక్ష్మారెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఏమా చంద్రం, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్,శేరిపల్లి సర్పంచ్ సంతోష గోండస్వామి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు ఆలూరి రవి, సునీల్, గోపాల్, నాయకులు చంద్రం, రాము యాదవ్, గడ్డమీద కృష్ణ గౌడ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఆర్కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# బర్తరఫ్ చేయాల్సింది కొండా సురేఖ ను కాదు సీఎం రేవంత్ రెడ్డినే

- మాజీ మంత్రి సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి

**హైదరాబాద్ తెలంగాణ భవన్, సెప్టెంబర్ 04, సిరి న్యూస్:**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై చేసిన సంచలన విమర్శలు ఆయన వ్యాఖ్యల్లోని ముఖ్య అంశాలు:

మంత్రివర్గం నుండి తొలగింపు డిమాండ్: బర్తరఫ్ చేయాల్సింది కొండా సురేఖను కాదు, సీఎం రేవంత్ రెడ్డినే అని ఆయన డిమాండ్ చేశారు. దొంగతనం చూపించిన వారిని వదిలేసి, దొంగను సమర్థిస్తున్నారని విమర్శించారు.




**కొండా ఫ్యామిలీ అంశం:**

తెలంగాణ ప్రభుత్వ అవినీతిని ఆధారాలతో బయటపెట్టినందుకే కొండా సురేఖపై చర్యలు తీసుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం 100% అవినీతిమయమైందని ఆరోపించారు. దీనిపై ఇప్పటికే కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఆధారాలు పంపామన్నారు.

**భూ భారతి వర్సెస్ ధరణి:**



ఇది భూ భారతి కాదని 'భూ హారతి' అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ తెచ్చిన ధరణి వల్ల అక్రమాలకు తావులేకుండా ఉండేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులు లంచాలు తినేందుకు వీలుగా భూ భారతి తెచ్చి కోటి ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టి రైతులను భయపెడుతోందని అన్నారు.

**చంద్రబాబు నాయుడు మార్క్ పాలన:**

తెలంగాణలో నడుస్తోంది రాహుల్ గాంధీ పాలన కాదని, చంద్రబాబు నాయుడి డైరెక్షన్‌లోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని, ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల కోసమే రేవంత్ రెడ్డి తాపత్రయపడుతున్నారని ఒక కాంగ్రెస్ నాయకుడే తనకు ఫోన్ చేసి చెప్పాడని పేర్కొన్నారు.

**పార్టీలో చేరికపై స్పష్టత:**

కొండా సురేఖను బీఆర్ఎస్ పార్టీలోకి తీసుకునే ఆలోచన తమకు లేదని, ఆ దిశగా తమ వైపు నుండి ఎలాంటి ప్రయత్నాలు జరగడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ హ్యాట్రిక్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

- శ్రీ కృష్ణ నామస్మరణలతో మార్మోగిన ఆలయం

**తూప్రాన్ సెప్టెంబర్ 04 సిరి న్యూస్**

తూప్రాన్ మున్సిపల్ పట్టణ పరిధిలోని గీతా మందిరంలో శుక్రవారం శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా తెల్లవారుజాము నుండే భక్తులు ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు పిల్లలను చిన్ని కృష్ణులుగా అలంకరించి జై శ్రీకృష్ణ గోవిందా కృష్ణ గోవిందా నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మార్మోగాయి జన్మాష్టమి ప్రత్యేక ఆకర్షణగా ఉట్టి కొట్టే వేడుకను నిర్వహించారు పురోహితులు.శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ఆలయాలను పూలమాలలతో విద్యుత్ దీపాలతో తో సర్వాంగ సుందరంగా అలంకరించారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు సాయంత్రం ఉత్సవ విగ్రహాన్ని గ్రామ వీధుల్లో ప్రజల దర్శనార్థం ఊరేగించారు పెద్ద ఎత్తున భక్తులు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు





# పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



- ముఖ్యఅతిథిగా పాల్గొన్న యువజన నాయకుడు వి. ప్రవీణ్ రెడ్డి

**జిన్నారం సెప్టెంబర్ 04 సిరి న్యూస్**

బొల్లారం పబ్లిక్ స్కూల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను పాఠశాల యజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ యువజన నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు రాధా కృష్ణుల ప్రత్యేక వేషధారణతో అలరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాలలో కుల మతాలకు అతీతంగా కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. తల్లిదండ్రులు తమ చిన్నారులను విచిత్ర వేషధారణ చేయించి మురిసిపోయారని సంతోషం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా ప్రత్యేక వేషధారణలో మురిపించిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, విద్యార్థులకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ప్రభు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# చదువుకు పేదిరికం అడ్డుకాదని నిరూపించిన అలేఖ్య



- ఎంబిబిఎస్ సీటు సాధించిన డాకూర్ విద్యార్థిని
- తండ్రి చిన్నప్పడే చనిపోయినా....

జోగిపేట, సెప్టెంబర్ 04, (సిరి న్యూస్): తండ్రి చిన్నప్పుడే అనారోగ్యంతో మరణించినా పట్టుదలతో తండ్రి కోరికను తీర్చేందుకు కష్టపడి చదివి ఎంబీబీఎస్ సీటును సాధించింది అలేఖ్య. అందోల్ మండల పరిధిలోని డాకూర్ గ్రామానికి చెందిన గంగనోళ్ల అలేఖ్య ఇటీవల ప్రకటించిన నీట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎంబిబిఎస్ సీట్ సాధించింది. గ్రామంలోని నిరుపేద కుటుంబానికి విద్యార్థి ప్రతిభ కనబరచడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని గంగనోళ్ల లక్ష్మి - అర్జునయ్య ల కుమార్తె ప్రభుత్వ రెసిడెన్సియల్ కళాశాలలో చదువుతూ మొదటి ప్రయత్నంలోనే ప్రభుత్వ సీటు సాధించింది. గౌలిదొడ్డి రెసిడెన్సియల్ కళాశాలలో ఇంటర్ విద్యను అభ్యస్తూనే నీట్ పరీక్ష ప్రిపేర్ అయ్యి మొదటి ప్రయత్నంలోనే ప్రభుత్వ కాలేజీలో సీటు సంపాదించుకుంది. ఎంబిబిఎస్ సీటు సాధించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థి మాట్లాడుతూ ఎంబిబిఎస్ చదవడం తన తండ్రి చిరకాల కోరిక అన్నారు. చిన్నతనంలో తాను 4వ తరగతి చదువుతున్న సమయంలో మా నాన్న చనిపోయారని ఆమె అన్నారు. తండ్రి ఆశయాలను నెరవేర్చేందుకు పట్టుదలతో చదివి తండ్రి కోరికను తీర్చానని తెలిపింది. చదువుకు పేదరికం అడ్డు కాదని ఇది నిదర్శనమని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

# చిన్నారుల కృష్ణ, గోపికల వేషధారణతో సందడి




- వివేకానంద గ్లోబల్ ఉన్నత పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**గుమ్మడిదల, సెప్టెంబర్ 4 (సిరి న్యూస్):**

శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని పురపాలక సంఘం కేంద్రమైన గుమ్మడిదలలోని వివేకానంద గ్లోబల్ ఉన్నత పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో పాఠశాలకు చేరుకుని అందరినీ ఆకట్టుకున్నారు. నెమలి పింఛంతో అలంకరించిన కిరీటాలు, పసుపు రంగు వస్త్రాలు, బాల కృష్ణులుగా చిన్నారులు కనిపించగా, సంప్రదాయ దుస్తులు ధరించిన బాలికలు గోపికలుగా అలరించారు. పాఠశాల ప్రాంగణమంతా చిన్నారుల కేరింతలు, ఆటపాటలు, సందడితో కళకళలాడింది. కృష్ణుని బాల్య లీలలను గుర్తు చేస్తూ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కృష్ణాష్టమి పండుగ ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. శ్రీకృష్ణుని బోధనలు, ఆయన జీవన సందేశాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. ప్రేమ, స్నేహం, ధర్మం, మానవతా విలువలను పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలో పాల్గొని నిర్వహించిన ఆటపాటలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం నందిని శత్పతి, మహిపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి వేడుక



**హత్నూర, సెప్టెంబర్04,(సిరి న్యూస్)**

బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి, హైదరాబాద్ మొదటి మేయర్ కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి వేడుకను హత్నూర మండలం దౌల్తాబాద్ లో శుక్రవారం ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహం, డాక్టర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలువురు ముదిరాజ్ సంగం నాయకులు మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన కొరివి కృష్ణస్వామీ చిన్ననాటి నుండి ఉద్యమ పోరాటాన్ని కొనసాగించి బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కి ఎంతో కృషి చేసినట్లు తెలిపారు. అదేవిదంగా మేయర్ పదవి చేపట్టి పాఠశాలల నిర్మాణం, విద్య అభివృద్ధి కి కృషి చేసినట్లు కొనియాడారు.. అంతేకాకుండా సమాజంలో స్వేచ్ఛ, సమానత్వం సాధనకు కృషి చేసినట్లు తెలిపారు. విద్య, ఉద్యోగాలలో రాణించిన నాడే అధికార పీఠం దక్కించుకొని హక్కుల సాధనకు పోరాడవచ్చని ప్రతి ఒక్కరూ అన్ని రంగాలలో చైతన్యం కనబరుస్తూ హక్కుల సాధనకు పోరాటం చేయాలని స్ఫూర్తి నింపిన గొప్ప నాయకుడని తెలిపారు కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు గున్నాల నర్సింలు, మాజీ జెడ్పిటిసి ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు రాజేందర్, కొన్యాల వెంకటేశం,కొన్యాల సతీష్, సుజాత సత్యం, కిష్టయ్య, రవికుమార్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎప్పుడూ పిలిచినా నేనున్నానంటూ

# కదిలే దాత నీలం మధు

- సాయన్న విగ్రహానికి ఐదు లక్షల భారీ విరాళం

**పటాన్ చెరు సెప్టెంబర్ 04 సిరి న్యూస్**

తెలంగాణ రాబిన్ హుడ్ బహుజన వీరుడు పండగ సాయన్న విగ్రహానికి తన వంతు సహాయం అందించనున్న నీలం,నాగర్ కర్నూల్ లో పండుగ సాయన్న విగ్రహ ఏర్పాటుకు ఐదు లక్షల భారీ ఆర్థిక సాయం అందజేసిన నీలం మధు ముదిరాజ్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర రాబిన్ హుడ్ పేద ప్రజల ఆకలి తీర్చిన మహానుభావుడు పండుగ సాయన్న అని తెలిపారు.

బహుజనుల హక్కులు ఆత్మగౌరవ పోరాటాలకు సాయన్న జీవితం స్ఫూర్తిదాయకమని ఆయన విగ్రహ ఏర్పాటుకు అండగా నిలవడం అభినందనీయమని ఆయన తెలిపారు. పేదల సంక్షేమం బహుజనుల ఐక్యతే లక్ష్యంగా పండుగ సాయన్న చూపిన బాటలో ముందుకు సాగుతామని తెలిపారు.



# నేపాల్‌టిబెట్ వరదల్లో 275 మంది భారతీయులు గల్లంతు

- 166 మందిని సురక్షితంగా రక్షించిన భారత్
- విపత్తులో 1,308 మంది మృతి.. 5,624 మంది గల్లంతు
- టిబెట్ నుంచి నేపాల్‌లోకి 1,907 మంది భారతీయులు
- 9 రోజుల తర్వాత ఇద్దరు కార్మికులు సజీవంగా



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4:**

నేపాల్‌టిబెట్ సరిహద్దులో భారీ వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో 275 మంది భారతీయులు గల్లంతైనట్లు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ శుక్రవారం వెల్లడించింది. ఇప్పటివరకు నేపాల్‌లో 166 మంది భారతీయులను సురక్షితంగా రక్షించినట్లు తెలిపింది. గల్లంతైన వారి ఆచూకీ కోసం నేపాల్ ప్రభుత్వం, ఆ దేశ విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటు భారత్‌లోని సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు.

**రక్షణ చర్యలు ముమ్మరం**

రక్షించిన 166 మంది భారతీయుల పేర్లను విదేశాంగ శాఖ ఎప్పటికప్పుడు వెల్లడిస్తోందని జైస్వాల్ తెలిపారు. సహాయక చర్యల్లో నేపాల్ అధికారులు చేస్తున్న కృషిని భారత్ అభినందిస్తోందన్నారు. చైనా నుంచి 1,907 మంది భారతీయులు సురక్షితంగా నేపాల్‌లోకి చేరుకున్నట్లు తెలిపారు. టిబెట్ అటానమస్ రీజియన్‌లో భారతీయ ప్రయాణికులు ఎవరూ చిక్కుకుపోలేదని చైనా అధికారిక వర్గాలు ధ్రువీకరించినట్లు పేర్కొన్నారు.

**భారీగా ప్రాణ నష్టం**

నేపాల్, టిబెట్‌లో సంభవించిన ప్రకృతి విపత్తులో ఇప్పటివరకు 1,308 మంది మరణించగా.. మరో 5,624 మంది గల్లంతైనట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. నేపాల్‌లో 1,287 మంది మృతి చెందగా, 5,083 మంది ఆచూకీ తెలియడం లేదు. టిబెట్‌లో 21 మంది మరణించగా, 541 మంది గల్లంతైనట్లు చైనా అధికారిక మీడియా వెల్లడించింది. హిమాలయ ప్రాంతాల్లో ట్రెక్కింగ్, యాత్రలకు వెళ్లినవారితో పాటు 800 మందికి పైగా విదేశీయులు గల్లంతైనట్లు సమాచారం.

**9 రోజుల తర్వాత సజీవంగా**

వరదలు, కొండచరియలు, మట్టి, రాళ్లతో దెబ్బతిన్న ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. నేపాల్‌లోని త్రిశూలి 3ఏ జలవిద్యుత్ ప్రాజెక్టు సమీపంలోని ఓ సొరంగంలో తొమ్మిది రోజులుగా చిక్కుకుపోయిన ఇద్దరు కార్మికులను సజీవంగా గుర్తించారు. సంజయ్ షా, కబీర్ మహర్జన్‌లను సొరంగం నుంచి బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. సొరంగ మార్గాల్లో భారీగా మట్టి, రాళ్లు పేరుకుపోవడంతో సహాయక చర్యలకు ఆటంకాలు ఎదురవుతున్నాయని నేపాల్ ఆర్మీ కల్నల్ ఝుబీంద్ర రేష్మి తెలిపారు. నీటిని బయటకు పంపడంతో పాటు శిథిలాలను తొలగిస్తూ మరెవరైనా సజీవంగా ఉన్నారా అనే కోణంలో గాలింపు కొనసాగిస్తున్నట్లు చెప్పారు.

**ఆగస్టు 26న విపత్తు**

నేపాల్‌టిబెట్ సరిహద్దు సమీపంలో ఆగస్టు 26న మంచు పొరలు లేదా హిమనదీ ప్రాంతం కూలిపోవడంతో భారీగా నీరు, మంచు, రాళ్లు, మట్టి నదీ వ్యవస్థలోకి ప్రవహించినట్లు అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రవాహం లోయల గుండా నేపాల్, టిబెట్ ప్రాంతాలకు చేరుకుని భారీ విధ్వంసం సృష్టించింది. ఇళ్లు, రహదారులు, వంతెనలు, జలవిద్యుత్ ప్రాజెక్టులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ముఖ్యంగా త్రిశూలి నది లోయ తీవ్రంగా ప్రభావితమైంది.

**భారత్ భారీగా సహాయం**

నేపాల్‌లో సహాయక చర్యలకు భారత్ మద్దతు కొనసాగిస్తోంది. భారత్ పంపిన ఐదో సహాయక విమానం 11 మంది సభ్యులతో కూడిన రెస్క్యూ బృందం, ప్రత్యేక పరికరాలు, 5.5 టన్నుల వైద్య సామగ్రిని నేపాల్‌కు తీసుకెళ్లింది. భారత రెస్క్యూ బృందాలు నేపాల్ అధికారులతో కలిసి సహాయక, పునరావాస చర్యల్లో పాల్గొంటున్నాయి. ప్రాణాలతో ఉన్నవారి కోసం గాలింపు, మృతదేహాల వెలికితీతలోనూ సహకరిస్తున్నాయి.

# పసిడి ధరలకు మళ్లీ రెక్కలు

- హైదరాబాద్‌లో ఒక్కరోజే రూ.1,310 పెరుగుదల
- 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.1,56,660
- 22 క్యారెట్ల ధర రూ.1,43,600కు చేరిక
- రెండు రోజుల్లో రూ.4,640 వరకు పెరిగిన ధర



**హైదరాబాద్, సెప్టెంబర్ 5:**

పసిడి ధరలు మళ్లీ భారీగా పెరుగుతున్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో వరుసగా ధరలు ఎగబాకుతుండటంతో కొనుగోలుదారుల్లో ఆందోళన నెలకొంది. తాజాగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,310 పెరిగి రూ.1,56,660కు చేరింది. 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,210 మేర పెరిగి రూ.1,43,610 వద్ద నమోదైంది.

**రెండు రోజుల్లో భారీ పెరుగుదల**

కేవలం రెండు రోజుల వ్యవధిలోనే 10 గ్రాముల పసిడి ధర రూ.4,640 వరకు పెరగడం గమనార్హం. దీంతో బంగారం కొనుగోలు చేయాలనుకుంటున్న వినియోగదారులు ధరల పరిణామాలను నిశితంగా గమనిస్తున్నారు.

**అంతర్జాతీయ ప్రభావం**

అంతర్జాతీయ మార్కెట్లలో బంగారం ధరల పెరుగుదల దేశీయ మార్కెట్‌పైనా ప్రభావం చూపుతోంది. అమెరికా ద్రవ్య విధానం, డాలర్ విలువ, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు వంటి అంశాలు పసిడి ధరల కదలికలను ప్రభావితం చేస్తున్నాయి. ఇటీవలి కాలంలో ప్రపంచ మార్కెట్‌లో బంగారానికి డిమాండ్ పెరగడం కూడా ధరల పెరుగుదలకు కారణమవుతోంది.

**పండగలు, పెళ్లిళ్ల వేళ భారం**

పండగలు, పెళ్లిళ్ల సీజన్ సమీపిస్తున్న సమయంలో పసిడి ధరలు ఈ స్థాయిలో పెరగడం సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారాన్ని మోపనుంది. రానున్న రోజుల్లో అంతర్జాతీయ మార్కెట్ల కదలికలు, డాలర్ విలువ, అమెరికా వడ్డీ రేట్లపై అంచనాలు బంగారం ధరలపై ప్రభావం చూపే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి.

## వీధికుక్కే రక్షణగా నిలిచింది

**కోయంబత్తూరు, సెప్టెంబర్ 4:**

తమిళనాడులోని కోయంబత్తూరులో ఓ వీధికుక్క చూపిన చొరవ చర్చనీయాంశంగా మారింది. మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న ఓ మహిళపై లైంగిక దాడికి యత్నించిన 17 ఏళ్ల బాలుడిని ఆ శునకం అడ్డుకుని ఆమెను కాపాడింది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సమీపంలోని సీసీటీవీ కెమెరాలో నమోదయ్యాయి. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో శునకంపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

**అర్ధరాత్రి ఘటన**

కోయంబత్తూరు సమీపంలోని తుడియలూరు రైల్వే ఓవర్‌బ్రిడ్జి సర్వీస్ రోడ్డులో గురువారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది. రోడ్డు పక్కన ఓ మహిళ వీధికుక్క సమీపంలో కూర్చుని ఉండగా, మద్యం మత్తులో ఉన్న 17 ఏళ్ల బాలుడు అక్కడికి వచ్చాడు. తొలుత శునకాన్ని అక్కడి నుంచి తరిమేందుకు ప్రయత్నించిన అతడు.. అనంతరం మహిళపై లైంగిక దాడికి యత్నించాడు. దీంతో ఆమె కేకలు వేయడంతో శునకం అప్రమత్తమైంది.

**బాలుడిని తరిమిన శునకం**

మహిళ అరుపులు విన్న వెంటనే శునకం బాలుడిపై దాడి చేసింది. అతడి కాళ్లను కరవడంతో భయపడిన బాలుడు అక్కడి నుంచి పరుగులు తీశాడు. శునకం కొంత దూరం వరకు అతడిని వెంటాడి తరిమికొట్టింది. ఈ మొత్తం ఘటన సమీపంలోని సీసీటీవీ కెమెరాలో నమోదైంది.

**నిందితుడు అరెస్ట్**

సీసీటీవీ దృశ్యాల ఆధారంగా పోలీసులు నిందితుడిని గుర్తించి అదే రోజు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం కోర్టులో హాజరు పరచగా.. న్యాయస్థానం అతడిని అబ్జర్వేషన్ హోంకు తరలించింది. ఘటనపై పోలీసులు తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

**నెటిజన్ల ప్రశంసలు**

ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు తీవ్రంగా స్పందిస్తున్నారు. నిస్సహాయురాలైన మహిళను కాపాడేందుకు శునకం స్పందించిన తీరును ప్రశంసిస్తున్నారు.

# క్రీడాకారిణిపై ఏఐ వేధింపులు

- వేలాది అసభ్యకర చిత్రాలతో కేయా కునాల్ బెనర్జీకి వేధింపులు
- డిజిటల్ వేధింపులపై కఠిన చర్యలకు డిమాండ్
- మహిళా క్రీడాకారిణుల భద్రతపై ఆందోళన

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ :**

ఏఐ సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ మహిళా క్రీడాకారిణులను ఆన్‌లైన్‌లో వేధిస్తున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాజాగా 140 కిలోల డెడ్‌లిఫ్ట్‌తో క్రీడా వర్గాల్లో గుర్తింపు పొందిన 21 ఏళ్ల భారత పవర్‌లిఫ్టర్ కేయా కునాల్ బెనర్జీ ఆన్‌లైన్ లైంగిక వేధింపులకు గురయ్యారు. తన ముఖం, శరీరాన్ని ఉపయోగించి ఏఐ ద్వారా రూపొందించిన వేలాది అసభ్యకర, అభ్యంతరకర చిత్రాలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రతిభను పక్కనపెట్టి వేధింపులు**

క్రీడారంగంలో ప్రతిభను చాటుకుని దేశానికి పేరు తీసుకురావాలనే లక్ష్యంతో కష్టపడుతున్న సమయంలో ఇలాంటి డిజిటల్ వేధింపులు తనను తీవ్ర మానసిక క్షోభకు గురిచేస్తున్నాయని కేయా పేర్కొన్నారు. తన విజయాలను గుర్తించి ప్రోత్సహించాల్సిన సమయంలో కొందరు వ్యక్తులు సోషల్ మీడియాలో అసభ్యకర కంటెంట్‌ను ప్రచారం చేయడంతో పాటు వ్యక్తిత్వాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు.

**ఏఐ దుర్వినియోగంపై ఆందోళన**

తనపై జరుగుతున్న ఆన్‌లైన్ వేధింపులు నిరంతరం కొనసాగుతున్నాయని, దీంతో తీవ్ర అసౌకర్యం, ఇబ్బందిని ఎదుర్కొంటున్నానని కేయా వెల్లడించారు. ఏఐ సాంకేతికతను తప్పుడు మార్గాల్లో ఉపయోగించి మహిళా క్రీడాకారిణుల గౌరవానికి భంగం కలిగించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**కఠిన చర్యలకు డిమాండ్**

మహిళల ముఖాలు, శరీరాలను ఉపయోగించి నకిలీ అసభ్యకర చిత్రాలను రూపొందించి ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని క్రీడాభిమానులు, నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. ఏఐ ఆధారిత దుర్వినియోగాన్ని అరికట్టడంతో పాటు మహిళా క్రీడాకారిణులకు ఆన్‌లైన్‌లో భద్రత కల్పించేందుకు కఠిన చర్యలు అవసరమని కోరుతున్నారు.

# మెలోనికి మోదీ శుభాకాంక్షలు

- భారత్-ఇటలీ బంధం మరింత బలోపేతం
- చారిత్రక ఘనత సాధించిన ఇటలీ ప్రధాని
- మోదీకి కృతజ్ఞతలు తెలిపిన మెలోని

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5:**

ఇటలీ యుద్ధానంతర చరిత్రలో అత్యంత సుదీర్ఘ కాలం వరుసగా ప్రధానమంత్రిగా కొనసాగుతున్న నేతగా జార్జియా మెలోని రికార్డు సృష్టించారు. ఈ చారిత్రక ఘనతపై ప్రధాని నరేంద్ర మోదీ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. దీనిపై స్పందించిన మెలోని.. భారత్‌ఇటలీ సంబంధాలు గతంలో ఎన్నడూ లేనంత బలంగా ఉన్నాయని పేర్కొన్నారు.

**మోదీకి మెలోని ధన్యవాదాలు**

తనకు శుభాకాంక్షలు తెలిపిన మోదీకి మెలోని ఎక్స్ వేదికగా కృతజ్ఞతలు తెలిపారు. మోదీతో ఉన్న స్నేహాన్ని ప్రస్తావిస్తూ.. భారత్, ఇటలీ మధ్య సంబంధాలు ప్రస్తుతం అత్యంత బలమైన స్థాయిలో ఉన్నాయని పేర్కొన్నారు. ఇటీవల ప్రారంభించిన ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం రెండు దేశాల మధ్య సంబంధాలకు ఉన్న ప్రాధాన్యతను తెలియజేస్తోందన్నారు.

**కొత్త అవకాశాలకు భాగస్వామ్యం**

భారత్, ఇటలీకి చెందిన నైపుణ్యాలను పరస్పరం అనుసంధానించడం ద్వారా కొత్త అవకాశాలను సృష్టించేందుకు ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం దోహదపడుతుందని మెలోని పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య సహకారం మరింత విస్తరించేందుకు ఈ భాగస్వామ్యం కీలకంగా మారుతుందని తెలిపారు.

**మెలోనికి మోదీ అభినందనలు**

మెలోని సాధించిన చారిత్రక ఘనత ఇటలీ ప్రజలు ఆమె నాయకత్వంపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమని మోదీ పేర్కొన్నారు. భారత్‌ఇటలీ ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో మెలోని స్నేహం కీలకంగా ఉందన్నారు. రెండు దేశాల ప్రజల కోసం సంపన్నమైన భవిష్యత్తును నిర్మించేందుకు ఆమెతో కలిసి సన్నిహితంగా పనిచేయాలని ఎదురుచూస్తున్నట్లు తెలిపారు.

The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY, editor BADHE JAYASHREE.


## ప్రజల కోసం పరితపించిన నాయకుడు 'చిలుముల'

- విట్టల్ రెడ్డి సేవలు చిరస్మరణీయం
- ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలి
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి
- నర్సాపూర్‌లో ఘనంగా విట్టల్ రెడ్డి 110వ జయంతి
- విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి


3



# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఆర్ఎంపీ క్లినిక్‌లు





### పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఆర్ఎంపీ వైద్యశాలలు

- అర్హతలపై సందేహాలున్నా ఆంగ్లంలో మందుల చీటీలు
- నిబంధనలకు విరుద్ధంగా మందుల నిల్వలు
- పట్టించుకోని వైద్యశాఖ అధికారులు

గుమ్మడిదల మున్సిపాలిటీతో పాటు గుమ్మడిదల మండలంలోని పలు ప్రాంతాల్లో ఆర్ఎంపీ క్లినిక్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సరైన వైద్య అర్హతలు, అనుమతులపై అనుమానాలు ఉన్నప్పటికీ కొందరు వ్యక్తులు క్లినిక్‌లు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గల్లీ గల్లీకి ఒక క్లినిక్ ఏర్పాటు చేసి ఇష్టారాజ్యంగా వైద్యం చేస్తూ, అందినకాడికి వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

గుమ్మడిదల, సెప్టెంబర్ 4 (సిరి న్యూస్):

5



## కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్ తట్టుకోలేరు

- హామీల అమలులో కాంగ్రెస్ విఫలం
- హరీశ్‌రావు, కేటీఆర్ సభలో ప్రశ్నిస్తుంటే మంత్రులకు ముచ్చెమటలు
- మాటలు కోటలు దాటుతున్నాయి.. చేతలు మాత్రం గడప దాటడం లేదు
- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్
- సంగారెడ్డిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా

6

మెదక్ జిల్లా రాజకీయాల్లో తనదైన స్పష్టమైన ముద్ర వేసిన సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్‌రెడ్డి రాబోయే ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేసేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారనే వార్తలు ఇప్పుడు ఉమ్మడి మెదక్ జిల్లావ్యాప్తంగా సరికొత్త రాజకీయ చర్చకు తెరలేపాయి. బలమైన నాయకత్వ లక్షణాలు, దాదాపు రెండున్నర దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న శశిధర్‌రెడ్డి లోక్‌సభ బరిలోకి దిగితే మెదక్ పార్లమెంట్ స్థానంలో అన్ని పార్టీల రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో పార్టీని నడిపించగల సమర్థత, అన్ని వర్గాల ప్రజల్లో ఉన్న ఆదరణ ఆయనకు సానుకూలాంశాలుగా మారాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. -ప్రత్యేక ప్రతినిధి, సిరి న్యూస్



# పట్లోళ్ల @ క్లీన్ ఇమేజ్!

### మెదక్ ఎంపీ బరిలో సమర్థుడంటూ టాక్





4

- పోటీకి సిద్ధమవుతున్నారంటూ జోరుగా చర్చ
- నియోజకవర్గంలో ప్రత్యేక గుర్తింపు
- ఆయన బరిలో దిగితే ఉమ్మడి జిల్లా సమీకరణలు మారే అవకాశం
- 2004లో మెదక్ అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యేగా..
- అధికారంలో ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే నేత
- కాంగ్రెస్, బీజేపీలలో పనిచేసి.. 2023లో హరీశ్ రావు సమక్షంలో గులాబీ గూటికి

### శశిధర్‌రెడ్డిది సుదీర్ఘ రాజకీయ అనుభవం.. ఉన్నత విద్యావంతుడు



# ఘనంగా కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి వేడుక







హత్నూర, సెప్టెంబర్04,(సిరి న్యూస్) బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి, హైదరాబాద్ మొదటి మేయర్ కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ జయంతి వేడుకను హత్నూర మండలం దౌల్తాబాద్ లో శుక్రవారం ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహం, డాక్టర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలువురు ముదిరాజ్ సంగం నాయకులు మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాషాలి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన కొరివి కృష్ణస్వామీ చిన్ననాటి నుండి ఉద్యమ పోరాటాన్ని కొనసాగించి బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కి ఎంతో కృషి చేసినట్లు తెలిపారు. అదేవిదంగా మేయర్ పదవి చేపట్టి పాఠశాలల నిర్మాణం, విద్య అభివృద్ధి కి కృషి చేసినట్లు కొనియాడారు.. అంతేకాకుండా సమాజంలో స్వేచ్ఛ, సమానత్వం సాధనకు కృషి చేసినట్లు తెలిపారు. విద్య, ఉద్యోగాలలో రాణించిన నాడే అధికార పీఠం దక్కించుకొని హక్కుల సాధనకు పోరాడవచ్చని ప్రతి ఒక్కరూ అన్ని రంగాలలో చైతన్యం కనబరుస్తూ హక్కుల సాధనకు పోరాటం చేయాలని స్ఫూర్తి నింపిన గొప్ప నాయకుడని తెలిపారు కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధ్యక్షుడు గున్నాల నర్సింలు, మాజీ జెడ్పిటిసి ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు రాజేందర్, కొన్యాల వెంకటేశం,కొన్యాల సతీష్, సుజాత సత్యం, కిష్టయ్య, రవికుమార్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.









# ఇరుకు గదుల్లో నిత్యఅన్నదానం...
# ఇబ్బందులలో భక్తులు

- నూతన భవనంలోకి మార్చాలి
- మనిరంతరం పర్యవేక్షణ అవసరం



**గుమ్మడిదల, సెప్టెంబర్ 4( సిరి న్యూస్ ):** గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన కార్యక్రమంలో సరైన పర్యవేక్షణ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని భక్తులు వాపోయారు. శ్రావణ మాసం సందర్భంగా ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తుండటంతో అన్నదాన కార్యక్రమం నిర్వహణలో తలెత్తుతున్న సమస్యలను పరిష్కరించాలని భక్తులు కోరుతున్నారు. ఆలయంలో నిత్యఅన్నదాన కార్యక్రమానికి వచ్చే భక్తులకు సరైన క్యూలైన్ పద్ధతి లేకపోవడం ప్రధాన సమస్యగా మారిందని పలువురు భక్తులు వాపోతున్నారు. భోజనం కోసం వచ్చే వారు ఎక్కడికక్కడ గుమిగూడటం, క్రమపద్ధతి లేకపోవడంతో వృద్ధులు, మహిళలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. మండపంలో కూడా భక్తులు ఎక్కడపడితే అక్కడ కూర్చొని భోజనం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు.

### ఇరుకు గదుల్లో అన్నదానం


శ్రావణమాసంలో ఆలయానికి భారీగా భక్తులు తరలివస్తున్నప్పటికీ, అందుకు అనుగుణంగా విశాలమైన ప్రదేశంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించకపోవడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని భక్తులు అంటున్నారు. ఇరుకైన గదుల్లో భోజనం చేయాల్సి రావడంతో సౌకర్యంగా కూర్చునేందుకు కూడా స్థలం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. శుక్రవారం భక్తుల రద్దీ మరింత పెరగడంతో అన్నదాన కార్యక్రమంలో తీవ్ర అసౌకర్యాలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. అన్నదాన మండపానికి సమీపంలో నూతనంగా నిర్మించిన మాడపు శంకరమ్మ మండపం విశాలంగా ఉన్న నేపథ్యంలో అక్కడ నిత్యఅన్నదాన కార్యక్రమాలను నిర్వహించాలని భక్తులు కోరుతున్నారు. విశాలమైన మండపంలో అన్నదానం ప్రసాదం నిర్వహిస్తే ఎక్కువ మంది భక్తులు ఒకేసారి భోజనం చేసే అవకాశం ఉండటంతో పాటు రద్దీని కూడా సమర్థవంతంగా నియంత్రించవచ్చని అభిప్రాయపడుతున్నారు.

### నాణ్యతలో తేడా రాకూడదంటున్న భక్తులు

నిత్య ఫస్ట్ లైన్స్ అన్నదానంలో అందిస్తున్న భోజనం నాణ్యతపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని భక్తులు కోరుతున్నారు. ముఖ్యంగా భక్తులకు వడ్డించే కూరగాయలు, ఇతర వంటకాల విషయంలో ప్రారంభం నుంచి కార్యక్రమం ముగిసే వరకు ఒకే విధమైన నాణ్యతను పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మొదటి బంతిలో భోజనం చేసే వారికి అందుతున్న కూరగాయలు, చివరికి భోజనం చేసే వారికి అందుతున్న వంటకాలలో తేడా కనిపిస్తోందని కొందరు భక్తులు వాపోయారు. ప్రతి భక్తుడికి సమానంగా, నాణ్యతతో కూడిన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### పర్యవేక్షణ అవసరం

నిత్యఅన్నదాన కార్యక్రమం ప్రారంభమైన సమయం నుంచి ముగిసే వరకు ఆలయ అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. సిబ్బంది పర్యవేక్షణ లేకపోవడం వల్లే క్యూలైన్లలో గందరగోళం ఏర్పడుతోందని ఆరోపిస్తున్నారు. రద్దీ రోజుల్లో అదనపు సిబ్బందిని నియమించి క్రమబద్ధమైన క్యూలైన్లు ఏర్పాటు చేయడంతో పాటు, భోజనం చేసే ప్రదేశంలో కూడా సరైన ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు. ఆలయ అధికారులు స్పందించి భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, అన్నదాన కార్యక్రమాన్ని మరింత మెరుగ్గా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు. భక్తుల సౌకర్యం, ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ నాణ్యతతో కూడిన భోజనం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. భక్తుల సమస్యలు ఎప్పటికి పరిష్కారమవుతాయో, సంబంధిత అధికారులు ఎప్పుడు చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.





# ప్రజల కోసం పరితపించిన
# నాయకుడు 'చిలుముల'

- విట్టల్ రెడ్డి సేవలు చిరస్మరణీయం
- ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలి
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి
- నర్సాపూర్‌లో ఘనంగా విట్టల్ రెడ్డి 110వ జయంతి
- విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి

నర్సాపూర్, సెప్టెంబర్ 4 (సిరి న్యూస్): చిలుముల విట్టల్ రెడ్డి 110వ జయంతి వేడుకలను పురస్కరించుకుని నర్సాపూర్‌లో ఆయన విగ్రహానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, నర్సాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ మురళి యాదవ్, రఘువీరా రెడ్డి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి విట్టల్ రెడ్డి చేసిన అమూల్యమైన సేవలను నాయకులు కొనియాడారు. ప్రజల కోసం నిరంతరం తపించిన ఆయన సేవలు సమాజానికి చిరస్మరణీయమని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే తమ అసలు లక్ష్యమని, ఆయన నడిచిన బాటలో నడుస్తూ నిరుపేదలకు సేవ చేస్తామని చిలుముల సుహాసిని రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింగ్ రావు, మాజీ సర్పంచ్ రమణారావు, రాజా గౌడ్, బాల్రాజ్, పంబల బాలకృష్ణ, వెంకట నాగేందర్ గౌడ్, శ్రీశైలం యాదవ్, మన్నే వెంకటేష్, కిషన్ నాయక్, ప్రభు గౌడ్, జక్కపల్లి లక్ష్మయ్య, ఆనంద్, సాయి చరణ్, చిరంజీవి, సునీల్ యాదవ్, ఆరిఫ్ అలీ, మనోజ్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.





# కాఠిన్యంలోనూ... మానవత్వం మెండు!

### రోడ్డు గుంతలు పూడ్చిన తూప్రాన్ పోలీసులు

తూప్రాన్, సెప్టెంబర్ 4 : పోలీసులంటే కేవలం కేసులు, లాఠీలు, చలాన్లు మాత్ర మే కాదు మానవత్వానికి నిలువెత్తు నిదర్శనమని తూప్రాన్ పోలీసులు నిరూపించా రు. తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పదవ వార్డులో ఉన్న గజ్వేల్ సంగారెడ్డి రోడ్డులో ఉన్న వెంకటాపూర్ రైల్వే గేట్ లో కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్డు పూర్తిగా దెబ్బతిని పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ద్విచక్ర వాహనదారు లు రోజుల తరబడి ప్రయాణికులు ప్రమా దాల బారిన పడుతున్నారు. రాత్రి వేళల్లో గుంతలు కనిపించక పడిపోతున్నారు. గురు వారం రోజు తూప్రాన్ డి ఎస్ పి నరేందర్ గౌడ్ నర్సాపూర్ వెళ్తుండగా భారీ గుంతలను గుర్తించి ప్రయాణికులకు చాలా ఇబ్బందికరంగా ఉన్న విషయాన్ని గమ నించి తూప్రాన్ కు సంబంధించిన ఎస్ఐ గంగ రాజుకు చెప్పి గుంతలను వెంట నే పూడ్చాలని సూచించడంతో సొంత డబ్బులతో ట్రాక్టర్ ద్వారా డబల్ ఎంఎం కంకర డస్ట్ తెప్పించి గుంతలను పూడ్చడంతో ప్రయాణికులకు ఎంతో సంతోషిస్తున్నారు. వర్షాలకు రోడ్డున పడ్డ గుంతల వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించి ఎవరి కోసం ఎదురు చూడకుండా స్వయంగా రంగంలోకి దిగి గుంతలను పూడ్చిన తూప్రాన్ పోలీసులను ప్రజలు కొనియాడుతున్నారు. ఇందుకు సహకరించిన డిఎస్పి నరేందర్ గౌడ్ తోడ్పాటును అభినందించారు.













# పట్లోళ్ల@క్లీన్ ఇమేజ్!

## మెదక్ ఎంపీ బరిలో సమర్థుడంటూ టాక్

- పోటీకి సిద్ధమవుతున్నారంటూ జోరుగా చర్చ
- నియోజకవర్గంలో ప్రత్యేక గుర్తింపు
- ఆయన బరిలో దిగితే ఉమ్మడి జిల్లా సమీకరణలు మారే అవకాశం
- 2004లో మెదక్ అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యేగా..
- అధికారంలో ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే నేత
- కాంగ్రెస్, బీజేపీలలో పనిచేసి.. 2023లో హరీశ్ రావు సమక్షంలో గులాబీ గూటికి

**శశిధర్‌రెడ్డిది సుదీర్ఘ రాజకీయ అనుభవం.. ఉన్నత విద్యావంతుడు**

## పార్లమెంట్ స్థానంలో పూర్వవైభవం రావాలంటే శశిధర్‌రెడ్డే సమర్థుడు... అభిప్రాయపడుతున్న కేడర్

**ప్రత్యేక ప్రతినిధి, సిరి న్యూస్:** పాపన్నపేట మండలం యూసుఫ్‌పేట గ్రామానికి చెందిన దివంగత పి. నారాయణరెడ్డి కుమారుడైన పట్లోళ్ల శశిధర్‌రెడ్డి ఉన్నత విద్యావంతుడు. ఎంఏ, ఎల్‌ఎల్ బీ పూర్తిచేసీ న్యాయవాద వృత్తిని, వ్యవసాయాన్ని కొనసాగిస్తూనే ప్రజాసేవను లక్ష్యంగా ఎంచుకున్నారు. విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యలపై గళమెత్తిన ఆయన, 2002లో మెదక్ అసెంబ్లీకి జరిగిన ఉపఎన్నిక ద్వారా ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టి గట్టి పోటీనిచ్చారు. అనంతరం 2004 సార్వత్రిక ఎన్నికల్లో అప్పటి రాజకీయ పరిస్థితుల దృష్ట్యా జనతా పార్టీ తరఫున బరిలోకి దిగి ఘనవిజయం సాధించి తొలిసారి శాసనసభలోకి అడుగుపెట్టారు. ఆ తర్వాత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో కాంగ్రెస్ పార్టీకి అసోసియేట్ సభ్యుడిగా కొనసాగుతూ నియోజకవర్గ రూపురేఖలు మార్చేం దుకు భారీగా అభివృద్ధి పనులను సాధించారు.

### మచ్చలేని నేత.. క్యాడర్‌తో కలగొలుపుతనం

రెండు దశాబ్దాలకు పైగా ప్రత్యక్ష రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్నప్పటికీ శశిధర్‌రెడ్డిపై ఎలాంటి అవినీతి లేదా వివాదాస్పద మచ్చలు లేకపోవడం ఆయనకున్న అతిపెద్ద రాజకీయ బలం. పదవుల్లో ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజలకు, తనను నమ్ముకున్న అనుచరులకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గంలో బలమైన కేడర్ నెట్‌వర్క్‌ను కాపాడుకుంటూ వచ్చారు. తన తండ్రి దివంగత నారాయణరెడ్డి జ్ఞాపకార్థం స్థానికంగా అనేక సామాజిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు అండగా నిలుస్తున్నారు. సౌమ్యుడిగా, వివాదరహితుడిగా ఉంటూనే ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటాలు సాగించే నాయకుడిగా ఆయనకు ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు ఉంది.

### పార్టీ మార్పులు.. బీఆర్ఎస్‌లో కీలక పాత్ర


2009 అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందిన తర్వాత, 2014, 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో టికెట్ కేటాయింపుల్లో అన్యాయం జరిగిందని భావించిన ఆయన అనుచరుల కోరిక మేరకు బీజేపీలో చేరారు. అనంతరం కర్ణాటక ఎన్నికల తర్వాత మారిన రాజకీయ పరిణామాల్లో రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లోకి వచ్చి 2023లో మేనిఫెస్టో కమిటీ సభ్యుడిగా సేవలందించారు. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో మెదక్ టికెట్ దక్కకపోవడంతో, మనస్తాపానికి గురై మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు సమక్షంలో భారత్ రాష్ట్ర సమితి గూటికి చేరారు. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో కీలక నాయకుడిగా కొనసాగుతూ క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్నారు.

### పార్టీ బలోపేతానికి శశిధర్‌రెడ్డే సమర్థుడు


మెదక్ పార్లమెంట్ పరిధిలో పార్టీని సమర్థవంతంగా ముందుకు నడిపించాలన్నా, పూర్వ వైభవాన్ని తీసుకురావాలన్నా పట్లోళ్ల శశిధర్‌రెడ్డే సరైన నాయకుడని గులాబీ శ్రేణుల్లో బలమైన అభిప్రాయం వ్యక్తమవుతోంది. వివాదరహితుడైన నేత కావడం, నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ స్థానాల నేతలతో సత్సంబంధాలు ఉండటం ఆయనకు కలిసివచ్చే ప్రధానాంశాలు. మెదక్ ఎంపీ స్థానానికి బలమైన పోటీదారుగా ఆయన్ను నిలబెడితే క్యాడర్‌లో సరికొత్త ఉత్సాహం వస్తుందని, పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేయడం ఆయన ఒక్కడి వల్లే సాధ్యమవుతుందని కార్యకర్తలు బాహాటంగా చర్చించుకుంటున్నారు. పార్టీ అధిష్టానం ఈ దిశగా సానుకూలంగా ఆలోచించి నిర్ణయం తీసుకుంటే బాగుంటుందనే మనోభావాలు పార్టీ వర్గాల నుంచి వినిపిస్తున్నాయి.

### లోక్‌సభ ఎన్నికల్లో మారనున్న సమీకరణలు

రాబోయే రోజుల్లో పట్లోళ్ల శశిధర్‌రెడ్డి మెదక్ లోక్‌సభ స్థానం నుంచి ఎంపీగా లేదా స్థానిక సంస్థల ఎన్నికల రంగంలో ప్రధాన పాత్ర పోషించేందుకు పక్కా వ్యూహాలు సిద్ధం చేసుకుంటున్నారు. ఒకవేళ బీఆర్ఎస్ అధిష్టానం శశిధర్‌రెడ్డి అభ్యర్థిత్వానికి మొగ్గుచూపితే, అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీలకు గట్టి సవాల్ ఎదురుకావడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. శశిధర్‌రెడ్డికి ఉన్న క్లీన్ ఇమేజ్, ప్రజలతో ఉన్న అనుబంధం మెదక్ పార్లమెంట్ సమరాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా, రసవత్తరంగా మార్చడం ఖాయంగా కనిపిస్తోంది.






# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఆర్‌ఎంపీ క్లినిక్‌లు

- పుట్టగొడుగుల్లా వెలుస్తున్న ఆర్ఎంపీ వైద్యశాలలు
- అర్హతలపై సందేహాలున్నా ఆంగ్లంలో మందుల చీటీలు
- నిబంధనలకు విరుద్ధంగా మందుల నిల్వలు
- పట్టించుకోని వైద్యశాఖ అధికారులు

**గుమ్మడిదల మున్సిపాలిటీతో పాటు గుమ్మడిదల మండలంలోని పలు ప్రాంతాల్లో ఆర్ఎంపీ క్లినిక్‌లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సరైన వైద్య అర్హతలు, అనుమతులపై అనుమానాలు ఉన్నప్పటికీ కొందరు వ్యక్తులు క్లినిక్‌లు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గల్లీ గల్లీకి ఒక క్లినిక్ ఏర్పాటు చేసి ఇష్టారాజ్యంగా వైద్యం చేస్తూ, అందినకాడికి వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.**

గుమ్మడిదల, సెప్టెంబర్ 4 (సిరి న్యూస్): కొందరు ఆర్ఎంపి వైద్యులు ఆంగ్లంలో మందులు రాస్తుండటంతో, వారు వైద్యం చేయడానికి అవసరమైన అర్హతలు కలిగి ఉన్నారా? మందులు సూచించే అధికారం ఉందా? అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. అయితే, సామాన్య ప్రజలకు ఈ విషయాలపై పూర్తి అవగాహన లేకపోవడంతో జ్వరం, నొప్పులు లేదా ఇతర అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు సమీపంలోని ఆర్ఎంపీ క్లినిక్‌లకే పరుగులు తీస్తున్న పరిస్థితి కనిపిస్తోంది.

### ప్రథమ చికిత్సకే పరిమితం కావాల్సిన సేవలు...!


ప్రజల ఆరోగ్య అవసరాలను ఆసరాగా చేసుకొని కొందరు ఆర్ఎంపీలు తమ పరిధిని మించి వైద్యం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిబంధనల ప్రకారం తమకు అనుమతించిన పరిమితుల్లో ప్రథమ చికిత్స వంటి సేవలు అందించి, అవసరమైతే అర్హత కలిగిన వైద్యుల వద్దకు రోగులను పంపాల్సి ఉంటుంది. అయితే, మండలంలోని కొన్ని ప్రాంతాల్లో మాత్రం కొందరు ఆర్ఎంపీలు పూర్తి స్థాయి వైద్యుల మాదిరిగా క్లినిక్‌లు నిర్వహిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. కొన్ని క్లినిక్‌ల వద్ద ఎంబీబీఎస్, ఎండీ వంటి అర్హతలు కలిగిన వైద్యుల పేర్లతో బోర్డులు ఏర్పాటు చేస్తున్నారని, సంబంధిత వైద్యులు అక్కడ నిత్యం అందుబాటులో ఉండరనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైద్యుడు లేకున్నా ఇతర వ్యక్తులు క్లినిక్ నిర్వహిస్తూ రోగులకు మందులు సూచిస్తున్నారనే విషయంపై సమగ్ర విచారణ జరపాలని స్థానికులు కోరుతున్నారు.

### క్లినిక్ పక్కనే మెడికల్ షాపులు... నిబంధనలపై అనుమానాలు

గుమ్మడిదల మండలం, మున్సిపాలిటీ పారిశ్రామిక ప్రాంతంగా వేగంగా అభివృద్ధి చెందుతోంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో నివసిస్తుండటంతో ఆరోగ్య సేవలకు డిమాండ్ పెరిగింది. ఇదే పరిస్థితిని కొందరు వ్యాపారంగా మార్చుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పలు ప్రాంతాల్లో క్లినిక్‌లకు సమీపంలోనే మెడికల్ షాపులు ఏర్పాటు చేసి మందుల విక్రయాలు సాగిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. కొన్ని చోట్ల అవసరమైన నిబంధనలు పాటిస్తున్నారా? మందుల నిల్వలు చట్టబద్ధంగా ఉన్నాయా? రోగులకు సూచిస్తున్న మందులు అర్హత కలిగిన వైద్యుల పర్యవేక్షణలోనే ఇస్తున్నారా? వంటి అంశాలపై సంబంధిత అధికారులు తనిఖీలు చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

### ▪ ఆదివారం లేదా సెలవు దినాల్లో అర్హత కలిగిన వైద్యులు

ఆదివారం ఎలా సెలవు దినాల్లో అర్హత కలిగిన వైద్యులు అందుబాటులో లేని సమయంలో కూడా కొన్ని క్లినిక్‌లు కొనసాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. పారిశ్రామిక ప్రాంతం కావడంతో నిత్యం కార్మికులు, స్థానిక ప్రజలు వివిధ ఆరోగ్య సమస్యలతో వైద్య సేవలు పొందాల్సి వస్తోంది. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకొని కొందరు అనుమతులు, అర్హతలపై సందేహాలున్న వ్యక్తులు వైద్య సేవల పేరుతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇంత జరుగుతున్నా సంబంధిత వైద్యశాఖ అధికారులు సమగ్రంగా తనిఖీలు చేపట్టడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గుమ్మడిదల మండలం, మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న క్లినిక్‌లు, వైద్యుల అర్హతలు, అనుమతులు, మందుల నిల్వలు, మెడికల్ షాపుల లైసెన్సులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల ప్రాణాలతో ముడిపడిన ఈ అంశాన్ని జిల్లా యంత్రాంగం సీరియస్‌గా తీసుకొని సమగ్ర విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.






# కేసీఆర్ అసెంబ్లీకి వస్తే రేవంత్ తట్టుకోలేరు

- హామీల అమలులో కాంగ్రెస్ విఫలం
- హరీశ్‌రావు, కేటీఆర్ సభలో ప్రశ్నిస్తుంటే మంత్రులకు ముచ్చెమటలు
- మాటలు కోటలు దాటుతున్నాయి.. చే మాత్రం గడప దాటడం లేదు
- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్
- సంగారెడ్డిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన ధర్నా



**సంగారెడ్డి, సెప్టెంబర్ 4 (సిరి న్యూస్):** ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో అవాస్తవ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆచరణలో మాత్రం పూర్తిగా విఫలమైందని, మాటలు కోటలు దాటుతున్నాయి.. చేతలు మాత్రం గడప దాటడం లేదు అన్న చందంగా వ్యవహరిస్తోందని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. వృద్ధులు, మహిళలు, వికలాంగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయా లని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఆయన ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ భారీ నిరసన ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అడుగుపెడితే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పలేని దుస్థితి ఏర్పడుతుందని ఎద్దేవా చేశారు. ఇప్పటికే అసెంబ్లీలో హరీశ్‌రావు, కేటీఆర్ ప్రభుత్వాన్ని నిలదీస్తుంటే మంత్రులకు ముచ్చెమటలు పడుతున్నాయని, సమాధా నం చెప్పలేక తడబడుతున్నారని విమర్శించారు. "చెప్పేది శ్రీరంగనీతులు.. చేసేది తలకిందుల పనులు" అన్నట్లుగా కాంగ్రెస్ పాలన సాగుతోందని ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో వృద్ధులకు నెలకు రూ.4,000 పింఛన్ ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక ఆ ఊసే ఎత్తకుండా మోసం చేశారని మండిపడ్డారు. మహాలక్ష్మి పథకం కింద ప్రతి మహిళకు నెలకు రూ.2,500 అందిస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ఆడబిడ్డల ఓట్లతో గెలిచి, వారికే ఇచ్చిన మాట మరిచిపోతే ప్రజలు సహించరని హెచ్చరించారు. వికలాంగులకు నెలకు రూ.6,000 పింఛన్ ఇస్తామన్న హామీని అమలు చేయకుండా వారిని నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్ రెడ్డి, మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, డాక్టర్ శ్రీహరి, మందుల వరలక్ష్మి, జుబేదా, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









# కేసీఆర్ నగర్ సమస్యలపై గళమెత్తిన బీఆర్ఎస్

- నోటీసులు ఆపండి.. వసతులు కల్పించండి
- రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు కల్పించాలని డిమాండ్
- మౌలిక వసతుల కోసం బీఆర్ఎస్ ఆందోళన

రామచంద్రపురం, సెప్టెంబర్ 4 (సిరి న్యూస్): కొల్లూరు కేసీఆర్ నగర్ ఫేజ్-1, 2, 3లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన చేపట్టారు. తెల్లాపూర్ డివిజన్‌లోని కేసీఆర్ నగర్ ఫేజ్-2 డబుల్ బెడ్‌రూమ్ మెయిన్ గేట్ వద్ద నిర్వహించిన ఈ ఆందోళనలో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెన్నవరం ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నోటీసులు ఇవ్వడం కంటే ముందుగా రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం వంటి కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. చిరు వ్యాపారుల జీవనోపాధికి ఇబ్బందులు కలగకుండా 'మా దుకాణాలు మాకే' అనే సమస్యను పరిష్కరించాలని కోరారు. కేసీఆర్ నగర్‌లో పాఠశాల, జూనియర్ కళాశాల, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆసుపత్రి, రైతు బజార్, బస్ భవన్, స్మశాన వాటిక వంటి సదుపాయాలు కల్పించాలని కోరారు. ఎస్టీపీ నిర్వహణ బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకోవాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ నగర్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలపై ఉన్న వాటర్ బిల్లుల భారాన్ని తగ్గించేందుకు, మాఫీ చేయించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. కేసీఆర్ నగర్ సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని ఆదర్శ్ రెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కేసీఆర్ నగర్ ఫేజ్-1, 2, 3కు చెందిన ప్రజలు, చిరు వ్యాపారులు, యువత పాల్గొన్నారు.